# గోకవరం మండలంలో పిడిఎస్ బియ్యం పట్టివేత

### 3000 కేజీల రేషన్ బియ్యం స్వాధీనం



గోకవరం సెప్టెంబర్ 5 జి ఎస్ బి వార్త: గోకవరం మండలం గాదె లపాలెం గ్రామ చివరన ఉన్న రైస్ మిల్లు పై శుక్రవారం తెల్లవారుజామున విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు ఆ సమయంలో వ్యాన్ పై అక్కడికి వచ్చి ఉన్న మూడు టన్నుల రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు స్థానికుల వివరాల ప్రకారం ఊరు చివర ఉన్న ఆదిలక్ష్మి రైస్ మిల్ విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు మిల్లు నిర్వాహకులు వివిధ గ్రామాలకు చెందిన వారిగా అధికారులు గుర్తించారు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి పాలిష్ యంత్రంతో బియ్యాన్ని శుద్ధి చేసి అధిక రేట్లకు అమ్ముతున్నారని సమాచారంతో పక్కా పకడ్బందీగా విజిలెన్స్ దాడులు జరిగాయి మిల్లులో స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ 1,44,000 పైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు అలాగే బియ్యం తరలించడానికి ఉపయోగించిన వాహనాన్ని కూడా అధికారులు సిజ్ చేశారు. ఈ దాడుల్లో పాల్గొన్న విజిలెన్స్ అధికారులు సిఐలు శేఖర్ బాబు గోపాలకృష్ణ ఎమ్మెస్ఓ శాంతి ప్రియ తో పాటు మరి కొంత మంది అధికారులు పాల్గొన్నారు

# రావులపాలెం - వాడపల్లి ఏటిగట్టుకు 7 కోట్ల రూపాయలతో నూతన రోడ్డుకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ఆత్రేయపురం (జిఎస్బి వార్త) సెప్టెంబర్ 5 : కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన సేవలు అందిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం: రావులపాలెం చీం 216 గౌతమీ నది ఎటుగట్టు నుండి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ రోడ్డు వరకు సుమారు 7 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఎటుగట్టు రహదారి పనులకు శనివారం నాడు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు శంకుస్థాపన చేశారు. 6 కోట్లు సాక్సి నిధుల నుండి, రుడా నుండి కోటి రూపాయల నిధులతో ఈ రోడ్డు నిర్మిస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. స్వామి వారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఎటుగట్టు ప్రాంతాన్ని, రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ రహదారి నిర్మాణంతో స్థానిక ప్రజలు, రైతులు, వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపద సృష్టించడం అంటే.....నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదల నడ్డివిరవడమేనా..?

### వైసిపి రాష్ట్ర నాయకుడు కండెల్ల పెద్దిరాజు ఆగ్రహం



గోకవరం సెప్టెంబర్ 5జి ఎస్ బి వార్త : గోకవరం స మావేశంలో వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ "రాష్ట్ర పెన్షనర్స్ రిటైర్డ్ ఉద్యోగుల కార్యాదర్శి", మరియు "మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్"" కండెల్ల పెద్దిరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతసేపు వారి స్వంత డబ్బాలు కొట్టుకుంటూ గత "వై సి పి" ప్రభుత్వం లో పూర్తి చేసిన ప్రాజెక్టులను నేడు వారే పూర్తిచేసినట్టుగా ప్రారంభోత్సవాలకు, ఫొటోలకు ప్రాధాన్యతను ఇస్తూ ప్రజలకు చేసిందేమిలేదని, బూటకపు హామీలతో గద్దెనెక్కి, రేవు దాటిన తరువాత తెప్ప తగలలేసినట్టుందని ఆయన ఎద్దేవా చేసారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు తన ఎన్నికల ప్రచారంలో నిత్యావసర వస్తువులకు రెక్కలొచ్చాయని కూటమి అధికారంలోకి వచ్చినవెంటనే రెక్కలు కత్తిరిస్తానని చంద్రబాబు ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని, ధరల రెక్కలు కత్తిరించడం అంటుంచితే నాటి ధరలకు ఇప్పటి కూటమి ధరలు మూడింతలు పెంచి మాట తప్పిన ఘనత కూటమి దేనని ఆనాడు వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో నిత్యావసర వస్తువుల ధరలను స్టిరీకరించి, కోవిడ్ సమయంలో కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి గారికే దక్కిందని, కానీ చంద్రబాబు ప్రజలపై నిత్యావసర వస్తువుల భారం పెంచి పేద, బడుగు, బలహీన వర్గాల నడ్డి విరిచి పరిపాలనను అదోగతి పాలు చేసారని జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో కేజీ బియ్యం 42రూపాయలు ఉండగా నేడు 79 రూపాయలు, నాడు కేజీ పామాయిలు 79 రూపాయలు ఉండగా నేడు 135 కు, నాడు పంచదార కేజీ 38 రూపాయలు ఉండగా నేడు 76 రూపాయలు కు, నాడు ఉల్లిపాయలు కేజీ 14 రూపాయలు ఉండగా నేడు 62 రూపాయలు కు, నాడు కంది పప్పు 89 రూపాయలు ఉండగా నేడు 162 రూపాయలు కు ఇలా ప్రతీ వస్తువు ధరను పెంచేస్తూ ధరలు స్టిరీకరణ చేయడంలో పూర్తిగా కూటమి ప్రభుత్వం విఫలమైయిందని, సగటున మనిషి మార్కెట్టులో కొనుగోలు శక్తి తగ్గి రూపాయి విలువను పతనం చేసే స్థాయిలోకి తీసుకొచ్చేశారని, ఇచ్చిన హామీలను తుంగలోకి త్రొక్కి, సంక్షేమాన్ని పూర్తిగా మరిచారని ప్రజలను పట్టించుకోకుండా గాలికొదిలేచారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని త్వరలో ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికలలో సరైన బుద్ధి చెబుతారని, ప్రజా వ్యతిరేకత మొదలైందని, ప్రజాగ్రహానికి కూటమి ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. "డి యస్సి" నియామకాలలో లోపాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని ప్రజలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత కూటమిదేనని, అదేవిదంగా ఉద్యోగులను నిలువునా నమ్మించి మోషం చేసిందని 11 వ పే కమీషన్ ఇవ్వకపోగా, 12వ పే కమీషన్ అమలు చేసే మాట అస్సలే లేదని, యువతకు ప్రోత్సాహక భృతి మాట మరచి యువతకు మొండి చెయ్యి చూపారని ఇది దగా కోరు ప్రభుత్వమని తొందర్లో కూటమికి పాడే కట్టే రోజు దగ్గర పడిందని ఆయన కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అనంతపద్మనాభ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

గోకవరం సెప్టెంబర్ ఐదు జీఎస్బీ వార్త : తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం గోకవరం గ్రామంలోని శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో శ్రీ అనంతపద్మనాభ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతుల విరాళాలతో నూతనంగా నిర్మించిన స్వామివారి పుష్కరిణి (కోనేరు)లో శ్రీ అనంతపద్మనాభ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు దంపతులు హాజరై స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు, అభిషేకాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులుపాల్గొన్నారు.



# హమారా ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలి

### మాల మహానాడు స్టేట్ మెంబర్ నల్లా చిన్నారావు డిమాండ్



అనపర్తి సెప్టెంబర్ 5( జి ఎస్ బి వార్త )డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ని కించపరిచేలా, కులాల మధ్య విద్వేషాలు రెచ్చ గొట్టేలా సోషల్ మీడియా వేదికగా కల్పిత నాయకుడు పేరుతో పుస్తకం ప్రచురించి ప్రచారం చేస్తున్న హమారా ప్రసాద్ అనే వ్యక్తి పై చర్యలు చేపట్టాలని మాలమహానాడు రాష్ట్ర మెంబర్ నల్లా చిన్నారావు పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ రకమైన ప్రచారాలు సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం తో బాటు షెడ్యూల్డ్ కులాల ప్రజల మనో భావాలు అవమానించడమేనని పేర్కొంటూ అనపర్తి పోలీస్ స్టేషన్లో ఎస్సై వినయ్ ప్రతాప్ కు చిన్నారావు ఫిర్యాదు అందించారు.

# అయోధ్య బాలరాముడి ఆలయానికి ఘనంగా శంకుస్థాపన

### - రామ మందిర నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం అందజేసిన కంబాల శ్రీనివాస



జగ్గంపేట, సెప్టెంబర్ జగ్గంపేట సెప్టెంబర్5 జి ఎస్ బి వార్త : జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శివ కేశవుల క్షేత్రంలో అయోధ్య బాలరాముడి రామ మందిర నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల మణి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశ్వహిందూ రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు దంపతులు హాజరై పీటలపై కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కంబాల శ్రీనివాసరావు దంపతుల చేతుల మీదుగా శంకుస్థాపన ఘనంగా జరిగింది. అనంతరం కంబాల దంపతులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు, రామ మందిర నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ.5 లక్షల చెక్కును కంబాల శ్రీనివాసరావు జ్యోతుల నెహ్రూ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. హిందూ ధర్మ పరిరక్షణ కోసం, సనాతన ధర్మ ప్రచారం కోసం నిరంతరం కష్టపడుతున్న వ్యక్తి కంబాల శ్రీనివాసరావు. శివ కేశవుల క్షేత్రానికి ఇప్పటివరకు ఎప్పుడూ విరాళాలు వసూలు చేయలేదు. మొట్టమొదటిసారి రామ మందిర నిర్మాణం కోసం కంబాల శ్రీనివాసరావు రూ.5 లక్షలు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉంది. ఇలాంటి దాతల సహకారంతో ఈ క్షేత్రం మరింత అభివృద్ధి చెందుతుంది అని అన్నారు . కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో దేశభక్తి, దైవభక్తి ఉండాలి. హిందూ ధర్మ పరిరక్షణ, సనాతన ధర్మ ప్రచారం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. మహిళలకు పట్టుచీరలు, బంగారు రూపులను అందిస్తున్నాము. అందులో భాగంగా ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్నాము. జ్యోతుల నెహ్రూ తెలియజేయడంతో 200 మందికి పట్టుచీరలు పంపిణీ చేయాలని వచ్చాము. పట్టుచీరలతో పాటు బంగారు రూపులు కూడా ఇవ్వడం జరిగింది. జ్యోతుల నెహ్రూ దంపతుల ఆధ్వర్యంలో ఈ శివ కేశవుల క్షేత్రం ఈ ప్రాంతానికే కాదు, రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందుతుంది. ఈ రామ మందిర నిర్మాణానికి తన వంతు సహాయం ఇంకా అందిస్తూనే ఉంటాను అని కంబాల అన్నారు . ఈ కార్యక్రమంలో జ్యోతుల లక్ష్మీదేవి, ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, కుంచే రాజా, పాలచర్ల నాగేంద్ర చౌదరి, జంపన రవి వర్మ,తులా రాము, మానేపల్లి బంగార్రాజు, పెద్దాడ వెంకన్న దొర,గ్రామ పెద్దలు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనలో అధ్యాపకుల పాత్ర కీలకం

### కళాశాల స్థాయి నుండే విజేతగా నిలిచేందుకు సన్నద్ధం కావాలి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమంత్



అనపర్తి సెప్టెంబర్ 5 ( జి.ఎస్.బి వార్త ) : విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకమైనదని, కళాశాలలో అధ్యాపకుల భోదనలను ఆచరిస్తే లక్ష్య సాధనకు తప్పక దోహదపడతాయని ఎమ్ ఎన్ ఆర్ విద్యాసంస్థల ఛైర్మెన్ మల్లిడి అనంత సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎమ్ ఎన్ ఆర్ జూనియర్ కళాశాల లో గురుపూజోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎమ్ ఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ తాడి సతీష్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉన్నత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఎమ్ ఎన్ ఆర్ విద్యాసంస్థ ద్వారా ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడం గర్వకారణమన్నారు. విద్య పై ఆసక్తి, జీవిత లక్ష్యాలను చేరుకోవాలనే తపన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.ఎల్. వి.కే సుమంత్ మాట్లాడుతూ, ఆధునిక సమాజంలో విద్య నేర్చుకున్న వారికే వివిధ రంగాల్లో అత్యుత్తమ అవకాశాలు ఉంటాయని, జీవితానికి ఎలాంటి లక్ష్యం లేకుండా కాలాన్ని వృధా చేయడం వల్ల సమాజంలో విలువను కోల్పోతారని అన్నారు. విద్యతోనే మనిషికి గుర్తింపు కలుగుతుందని, అధ్యాపకులు తో గౌరవంగా మెలుగుతూ వారి సూచనలుతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సుమంత్ ని దుశ్శాలువా, పూలమాలలతో కాలేజీ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు తమకు విద్యను అందించిన అధ్యాపకులను దుశ్శాలువా, పూలమాలల తో సత్కరించారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో సత్యభామ స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవి లత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్స్ టి.రామభద్రారెడ్డి, ఎన్.నవీన్, ఢిల్లీ పబ్లిక్ కిడ్ స్కూల్ ప్రిన్సిపాల్ సుదీష్న జానా, సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ తనుశ్రీ దెబ్రోయ్, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# వికాస్ లో ఘనంగా టీచర్స్ డే,ఫ్రెషర్స్ డే

రామచంద్రపురం ( జి ఎస్ బి వార్త ) : వికాస్ జూనియర్ కాలేజి ప్రాంగణంలో శనివారం టీచర్స్ డే,ఫ్రెషర్స్ డే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.తొలుత డా॥ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసారు. ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను కరస్పాండెంట్ వెంకటరమణ వివరించారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులందరూ వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ లైన్ వాసంశెట్టి వెంకటరమణ , ప్రిన్సిపాల్ శ లైన్ వి.యన్ ఝాన్సీ లక్ష్మీ, అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. తదనంతరం ప్రెషర్స్ డే కార్యక్రమం ఘనంగా విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ లైన్ వాసంశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతీవిద్యార్థికి ఇంటర్మీడియట్ ఒక కీలకమైన దశ అని అందువలన యజ్ఞంలా బావించి చదవాలని అప్పుడే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలన్నారు.విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అధికసంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు హాజరైనారు.



# సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ. 1,50,000/- విరాళం



అన్నవరం, (జి ఎస్ బి వార్త), సెప్టెంబర్ - 5. ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శనివారం అన్నవరం, సత్య గాయత్రి కాలనీకి చెందిన కర్రి అన్నాజీరావు రూ 1,50,000/- విరాళమును దేవస్థానం ఏఈఓ ఎల్. శ్రీనివాస్ కు అందజేసారు. ఇందులో లక్ష రూపాయలు కెకె కుమారి(లేటు), పేరున అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో శ్రావణ బహుళ చవితి రోజున,50 వేలు కర్రి మహాలక్ష్మి (లేటు) పేరున అందజేసి జ్యేష్ఠ బహుళ నవమి రోజున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా దాతను ఏఈవో శ్రీనివాస్ అభినందించి సత్యదేవుని ఫొటో, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం ప్రధమశ్రేణి వ్రతపురోహితులు కర్రి నాని ఉన్నారు.

# రామ మందిర నిర్మాణానికి శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహాయం

### రూ.4.24 లక్షల నిధులు అందజేసిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



ఐ.పోలవరం: సెప్టెంబర్ 05( జీఎస్ బి వార్త )కొమరగిరి రామారావుపేటలో నిర్మాణంలో ఉన్న శ్రీరామ మందిరానికి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరైన రూ.4.24 లక్షల నిధులను ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, గ్రామస్తులకు అందజేశారు. మురమళ్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆలయ నిర్మాణానికి సంబంధించిన నిధులను కమిటీ సభ్యులకు అందించారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయ నిర్మాణానికి మొదటి విడతగా రూ.2 లక్షలు, రెండో విడతగా రూ.2.24 లక్షలు మంజూరు కాగా, రెండు విడతల్లో కలిపి మొత్తం రూ.4.24 లక్షల ఆర్థిక సహాయం అందింది. శ్రీరామ మందిర నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు, కొమరగిరి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణ పనులకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన శ్రీవాణి ట్రస్ట్కు, నిధులు అందజేసిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుజ్జి కృష్ణరాజు, ఆకుల సత్తిబాబు, పెనుమత్స శరత్ రాజు, రాజేష్, కిషోర్ రాజు, దడాల చంటిబాబు, సూర్యనారాయణ, మద్దాల వెంకటేశ్వరరావు, కంకిపాడు దొరబాబు, మాధవ కృష్ణార్జున తదితరులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్లో ఘనంగా గురుపూజోత్సవం

### ఉపాధ్యాయుల సేవలు సమాజానికి మార్గదర్శకం



ఐ. పోలవరం, సెప్టెంబర్ 5:( జీఎస్ బి వార్త) గురుపూజోత్సవం సందర్భంగా మురమళ్లలోని శాంతినికేతన్ ప్రాథమిక, హైస్కూల్లో శనివారం గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులందరినీ శాలువాలతో సత్కరించి, పూలమాలలతో ఘనంగా గౌరవించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. విద్యార్థులకు అక్షరజ్ఞానం అందించడమే కాకుండా, వారి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతూ, ఉన్నత భవిష్యత్తు వైపు సరైన మార్గనిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయుల సేవలు ఎనలేనివని కొనియాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవిస్తూ, వారి సూచనలు, సలహాలను పాటించి అంకితభావంతో విద్యను అభ్యసించాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. అనంతరం శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత గోకవరపు పెదబాబు వెంకటరాజు జన్మదిన వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకున్నారు. అదేవిధంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను కూడా పాఠశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన శ్రీకృష్ణుడి వేషధారణలు, సంప్రదాయ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత గోకవరపు వెంకటరాజు, వీరభద్రకుమారి, తాతగారు, హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### పీజీఆర్ఎస్లో ప్రజల వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



మురమళ్ల: సెప్టెంబర్ 05 ( జీఎస్ బి వార్త) సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. మురమళ్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు. వ్యక్తిగత సమస్యలతో పాటు సామాజిక, మౌలిక వసతులకు సంబంధించిన పలు అంశాలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అర్జీదారుల సమస్యలను ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు శ్రద్ధగా విని, పరిష్కారానికి అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలపై వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన సమస్యలను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మరికొన్ని సమస్యలను పీజీఆర్ఎస్ పోర్టల్లో నమోదు చేసి, వాటి పరిష్కారంపై నిరంతరం పర్యవేక్షించాలని కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఆయన సూచించారు.

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఐ. పోలవరం మాల మహానాడు జేఏసీ డిమాండ్**

**అంబేద్కర్ విగ్రహం వద్ద దిష్టిబొమ్మ దహనం.. పోలీస్ స్టేషన్‌కు భారీ ర్యాలీ**





ఐ. పోలవరం, సెప్టెంబర్ 5:( జీఎస్ బి వార్) భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఐ. పోలవరం మండల మాల మహానాడు జేఏసీ, రిపబ్లికన్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఐ. పోలవరం మండలంలో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాత ఇంజరం హైవేపై ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు మాల మహానాడు జేఏసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, యావత్ భారతదేశానికి మార్గదర్శకుడని పేర్కొన్నారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, ప్రాథమిక హక్కులకు భరోసా కల్పించిందని తెలిపారు. అంబేద్కర్‌పై డిబేట్లు, సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ వేదికల ద్వారా అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు అన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో రాజ్యాంగ నిర్మాతను అవమానించే వ్యాఖ్యలను సమర్థించలేమని స్పష్టం చేశారు. హమారా ప్రసాద్‌పై తక్షణమే కేసు నమోదు చేసి, సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తే మాల మహానాడు జేఏసీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా మరింత పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుంచి కార్యకర్తలు నినాదాలు చేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లారు. అక్కడ పోలీసు అధికారులను కలిసి హమారా ప్రసాద్‌పై ఫిర్యాదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

భారీ ఉద్యమానికి హెచ్చరిక : అంబేద్కర్‌ను అవమానించే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే మాల మహానాడు జేఏసీ చూస్తూ ఊరుకోబోదని నాయకులు స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు అవసరమైతే మండలం నుంచి జిల్లా స్థాయి వరకు ఉద్యమాన్ని విస్తరిస్తామని తెలిపారు. శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి అంబేద్కర్‌ను అవమానించే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే మాల మహానాడు జేఏసీ చూస్తూ ఊరుకోబోదని నాయకులు స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు అవసరమైతే మండలం నుంచి జిల్లా స్థాయి వరకు ఉద్యమాన్ని విస్తరిస్తామని తెలిపారు. శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాల మహానాడు అధ్యక్షులు రేవు శ్రీను,ఆర్ పి ఐ జిల్లా చీకురుమల్లి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఉచ్చల సాల్మన్ రాజు, పంతగడి నరసింహమూర్తి, గిడ్డి ప్రసాద్,కాశి సిద్ధార్థ కుమార్,రిటైర్డ్ ఎస్.ఐ బి. వెంకటేశ్వర్లు,వడ్డి గౌతమ్,దున్నా సుబ్బారావు,మట్టా గగనవీరుడు,బీర సత్యనారాయణ,ములపర్తి శ్రీను బాబు,జనపల్లి విప్లవ కుమార్,మోర్త ధనకాసులు, మోర్త చిన్న,సాధనాల బాబురావు,గెల్లా శ్రీను బాబు,పునుగుమట్ల మూర్తి, నాగాబత్తుల రామకృష్ణ,మోర్త శ్రీను,పండు విజయ కుమార్,పచ్చిమాల భగవాన్ దాస్,పండు మురళీ, మోకా వెంకట్, గుత్తాల దుర్గాప్రసాద్, కన్నెడి సత్తిబాబు పలువురు మాల మహానాడు నాయకులు దళిత ఉద్యమ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అధిక సంఖ్యలో మాల మహానాడు జేఏసీ నాయకులు, కార్యకర్తలు, రిపబ్లికన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలి...!

**ఒక నెల -ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమాని 52 అర్జీలు**

**జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**





పెద్దాపురం, సెప్టెంబర్ 5, జి ఎస్ బి వార్త : "ఒక నెల –ఒక గ్రామం నాలుగు సందర్శనలు" కార్యక్రమం కింద అందిన అర్జీలను అత్యంత పగడ్బందీగా తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం పెద్దాపురం నియోజకవర్గం స్థాయిలో పెద్దాపురం మండలం ఎంపీడీవో నిర్వహించిన 'ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ ప్రియ ఇతర అధికారులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు, అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. తొలుత భారత తొలి ఉపరాష్ట్రపతి "డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్" జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒక నియోజకవర్గం చొప్పున నాలుగు సార్లు శుక్రవారం ఆ నియోజకవర్గంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పెద్దాపురం నియోజకవర్గ స్థాయిలో "ఒక నెల –ఒక గ్రామం నాలుగు సందర్శనలు" కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం కింద అందిన అర్జీల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అత్యంత పకడ్బందీగా పరిష్కరించాలన్నారు. వివిధ శాఖలలో నమోదు అయిన అర్జీలను క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయి విచారణ జరిపి ప్రజా సమస్యలకు పూర్తి పరిష్కారం చూపేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో దాదాపు 52 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఇవన్నీ కూడా ప్రధానంగా భూవివాదాలు, రీసర్వేలో గతంలో జరిగిన సమస్యలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రోడ్లు, తాగు నీరు, వ్యవసాయం అంశాలపై వచ్చాయన్నారు. వీటన్నిటిపై అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి, అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులు తెలుసుకొని ప్రజలు సంతృప్తి చెందేలా వారి సమస్యను పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి కృష్ణమూర్తి, మాజీ చైర్ పర్సన్ రాజా సూరిబాబు రాజా, పెద్దాపురం ఎంపీడీవో కెవీ. సూర్యనారాయణ, తహసీల్దార్ పి. శ్రీనివాసు, నియోజకవర్గంలోని ఇతర మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, డివిజన్, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు కంటే జగదీష్ మోహన్, బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, నూనె రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునిగా పెద్ది రెడ్ల రాజు



గోకవరంసెప్టెంబర్ ఐదు జివిఎస్బి వార్త : తూర్పుగోదావరి జిల్లా నుండిఉత్తమ ఉపాధ్యాయునిగా గోకవరం మండలంలోని రంప ఎర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ సోషల్ వి భాగానికి చెందినపై ది రెడ్ల రాజు ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది పెద్దిరెడ్డి రాజును మండలంలోని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు

# వ్యాయామ ఉపాధ్యాయులకు ఉత్తమ పురస్కారం




కాకినాడ (జీఎస్ బి వార్త) : జిల్లా వ్యాయామ సంఘం ఆధ్వర్యంలో ఆరుగురు వ్యాయామ ఉపాధ్యాయులు కలెక్టరు హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు.కాకినాడ జెఎన్టియుకె అల్యూమ్ని ఆడిటోరియంలో జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.. శ్రీహరి రాజు, సూరిబాబు,సుధా, మౌని, త్రిపుల, బేగం లకు కలెక్టరు, కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేసారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాయామ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు అవార్డు గ్రహీతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, తదితర అధికారులు, ఉపాధ్యాయులు పాలొన్నారు.

# శ్రీల ప్రభుపాద ఇస్కాన్ 4,5 సెప్టెంబర్ 2026 శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



కాకినాడ, (జీఎస్ బి వార్త ) : హరే కృష్ణ వైకుంఠం లో నిర్వహించారు.శ్రీ కృష్ణ జన్మాష్టమి లో చివరి రోజు వ్యాసపూజ (గురు పూజ ) నందోత్సవం శ్రీ కృష్ణ జన్మాష్టమి నందోత్సవం నందమహరాజు కు పుత్రుడు జన్మిచాడని బృందావన వాసులు నిర్వహించబడిన పండుగ ) మరియు వ్యాస పూజ ( గురు పూజ ) హరే కృష్ణ మూవ్మెంట్ వ్యస్థాపక గురువు శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభు పాదులు పుట్టిన రోజున శ్రీ కృష్ణ జన్మాష్టమి పక్క శ్రీ నంద మహా రాజు తనకు కుమారుడు జన్మిచారు . ప్రజలందరితో కలసి ఉత్సవమును నిర్వహించడందీనిని నందోత్సవం గా శ్రీ కృష్ణ జన్మాష్టమి మరుసతి రోజు హరే కృష్ణ మూవ్మెంట్ శనివారం నిర్వహించారు. ఈ సంప్రదాయం హరే కృష్ణ మూవ్మెంట్ లో నిర్వహించారు . హరే కృష్ణ మూవ్మెంట్ వ్యవస్థాపక గురువు శ్రీ శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాద 130 వ ఆవిర్భావ దినోత్సవం,పుట్టిన రోజును విగ్రహానికి మరియు చిత్ర పటానికి పుష్పములు అర్పించి ప్రత్యేక హారతి నిర్వహించారు . ఈ కార్యక్రమములో శ్రీ శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాద జీవిత విశేషాలను వైకుంటేశ్వర దాస భక్తులకు వివరించారు.

# ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

**శ్రీ సంహిత విద్యాసంస్థల అధినేత దినేష్ బాబు.**




రావులపాలెం, సెప్టెంబర్05, : ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని సమాజంలో ఎన్ని వృత్తులు ఉన్నా ఉపాధ్యాయ వృత్తికి ఉన్న గౌరవం అద్వితీయమైనదని శ్రీ సంహిత విద్యాసంస్థల అధినేత దినేష్ బాబు ప్రముఖ విద్యావేత్త మోహన్ లు అన్నారు శనివారం స్థానిక శ్రీ సంహిత జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలలో జరిగిన గురుపూజోత్సవంలో వారిరువురూ పాల్గొన్నారు భారత దేశ రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ మహోన్నత తత్వవేత్త మహా మనిషి భారత దేశ తొలి ఉపరాష్ట్రపతిగా రెండవ రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు ఆయన తన జీవితకాలమంతా విజ్ఞాన వ్యాప్తికి కృషి చేశారని వందకు పైగా పురస్కారాలు పొందారని కొనియాడారు శిష్యులు ఉన్నత స్థానంలో ఉంటే ఆనందపడేది ముందు ఉపాధ్యాయులేనన్నారు మానవులను భగవంతునిగా తీర్చి దిద్దింది గురువులేనని వారన్నారు ఉపాధ్యాయులు అధ్యాపకులు సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తమ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ నాగబాబు కళాశాలల ఇంచార్జ్ ఎన్ జైరాజ్ సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# జెమ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..




కోరుకొండ సెప్టెంబర్ 5 (జి ఎస్ బి వార్త) : కోరుకొండలోని జెమ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత తత్వవేత్త, విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా సేవలను, ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆయనకున్న అపారమైన గౌరవాన్ని స్మరించుకుంటూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్రను కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, అభినందన సన్మాన పత్రాలను అందజేసి సత్కరించారు. గురువుల సేవలను గుర్తించి వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జెమ్స్ చైర్మన్ మల్లిడి చంటిరెడ్డి, ప్రిన్సిపాల్ వీ. అను, హెడ్ మాస్టర్ చిక్కిరెడ్డి రాజబాబు, ఇంచార్జి శ్వేత, సాయి, వసంత్ రాయుడు, గాయత్రి, భార్గవి, గౌతమి, సాహితి, అను దుర్గ, శ్యామల,దేవి,నందిని మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఇద్దరికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు



సామర్లకోట, సెప్టెంబర్ 5, జి ఎస్ బి వార్త : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సామర్లకోట మండలంలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. సామర్లకోట మున్సిపాలిటీ లోని బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ పి సుధారాణి, వేట్లపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పి అనురాధ లు శనివారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు. విద్యా రంగంలో వారు అందించిన విశేష సేవలను గుర్తించి ప్రముఖులైన కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఎమ్మెల్సీ కర్రీ పద్మ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పి రమేశ్, పెద్దాపురం, కాకినాడ డివిజన్ల విద్యాశాఖాధికారుల చేతులమీదుగా ఈ అవార్డులు అందుకున్నారు. ఘనంగా సాగిన ఈ వేడుకలో అతిథుల చేతుల మీదుగా సుధారాణి, అనిరాధలు అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు వారిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.




# కరప నక్కావారిపేట పాఠశాలలో సానా సతీష్‌బాబు ఫౌండేషన్ నోట్‌బుక్స్ పంపిణీ



కరప, సెప్టెంబరు 5:(జీఎస్ బి వార్త) : విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీష్ అన్నారు.శనివారం మండల కేంద్రం కరపలోని నక్కావారిపేట పాఠశాలలో శుక్రవారం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి గురువులు నేర్పే క్రమశిక్షణ, విలువలే పునాది అన్నారు. చిన్నతనంలో ఉపాధ్యాయుల వద్ద నేర్చుకున్న మంచి అలవాట్లు, క్రమశిక్షణ జీవితాంతం విద్యార్థులను సరైన మార్గంలో నడిపిస్తాయని పేర్కొన్నారు. సమాజంలో గురువులకు మించిన దైవం లేదని కొనియాడారు. కరప పరిధిలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఫౌండేషన్ తరపున స్టేషనరీ సామగ్రిని అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల అభివృద్ధితో పాటు సమాజ సేవకు అనేక కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. నక్కావారిపేట పాఠశాలలో అదనపు తరగతి గదికి అవసరమైన రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు పాఠశాల ప్రహరీ గోడపై పాఠశాల పేరు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు గురుపూజోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ ముమ్మిడి వెంకటేష్, మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, టీడీపీ కాకినాడ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవు వెంకటేశ్వరరావు, ఐటీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి గుబ్బల ప్రసాద్‌రావు, గుబ్బల భాస్కరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్లో 37 అర్జీలు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం:(జిఎస్ బి వార్త) : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజా దర్బార్‌కు తరలివచ్చి తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మొత్తం 37 అర్జీలు అందాయి. రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన వినతిపత్రాలను ప్రజలు సమర్పించారు. అర్జీదారులతో మంత్రి సుభాష్ ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను క్షుణ్ణంగా విన్నారు. ప్రతి వినతిపత్రాన్ని సంబంధిత శాఖల అధికారులకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీకి ప్రాధాన్యత ఇస్తూ పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.

# అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణఉపాధ్యాయ దినోత్సవెం



కాకినాడ(జిఎస్ బి వార్త): అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం కాకినాడ వెంకటనగర్‌లోని శ్రీనివాసం అపార్ట్‌మెంట్‌లో క్లబ్ అధ్యక్షులు యాళ్ళ రత్నారావు నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ తెలుగు పండితులు శ్రీ. శ్రీపాద సుబ్బారాయుడు గారిని శాలువా, పుష్పమాల మరియు జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు యాళ్ళ రత్నారావు మాట్లాడుతూ, "గురువు అనేది కేవలం పాఠాలు బోధించే వ్యక్తి మాత్రమే కాదు. విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి, మంచి విలువలను నేర్పే శిల్పి. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది. మన జీవితంలో మనకు జ్ఞానాన్ని అందించిన గురువులను గౌరవించడం మనందరి బాధ్యత. అలాంటి మహనీయుడైన శ్రీపాద సుబ్బారాయుడు గారిని సత్కరించుకోవడం మా క్లబ్‌కు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది" అని అన్నారు. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, కొవ్వూరి మునిరెడ్డి మాట్లాడుతూ, "ఉపాధ్యాయులు సమాజానికి కనిపించని శిల్పులు. ఒక మంచి ఉపాధ్యాయుడు వందలాది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దగలడు. విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, మానవతా విలువలను అందించే గురువుల సేవ ఎప్పటికీ మరువలేనిది. గురువులను గౌరవించడం మన సంస్కృతిలో ఒక గొప్ప సంప్రదాయం" అని అన్నారు. వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్, చిట్టూరి వీర వర ప్రసాద్ మాట్లాడుతూ, "జీవితంలో మన విజయాల వెనుక తల్లిదండ్రులతో పాటు గురువుల పాత్ర కూడా ఎంతో కీలకం. ఉపాధ్యాయులు విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి, వారికి సరైన మార్గాన్ని చూపిస్తారు. సమాజంలో మంచి పౌరులను తయారు చేయడంలో వారి సేవ అమూల్యమైనది. ఉపాధ్యాయులను సన్మానించడం ద్వారా వారి సేవలను గుర్తుచేసుకోవడం ఎంతో అభినందనీయం" అని పేర్కొన్నారు. సన్మానం అందుకున్న శ్రీ. శ్రీపాద సుబ్బారాయుడు గారు స్పందిస్తూ, "నన్ను ఉపాధ్యాయుడిగా గౌరవించి, ఈ రోజు ఇంత ఆత్మీయంగా సత్కరించిన అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ సభ్యులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఉపాధ్యాయ వృత్తి నాకు ఎంతో గర్వకారణం. విద్యార్థులకు విద్యను అందించడంతో పాటు వారిని మంచి మనుషులుగా తీర్చిదిద్దడమే నిజమైన గురువు బాధ్యత. ఈ సన్మానం నాకు మరింత స్ఫూర్తిని, ఆనందాన్ని ఇచ్చింది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు దిలీప్ కుమార్ సధనాని, యాదవిల్లి మురళీధర్, జె. కృష్ణ ప్రసాద్, జె. లక్ష్మావతి, ఆశు సధ్నాని, కె. శ్రీలక్ష్మి, మల్లాడి ఈశ్వరి, సేతు మాధవరావు, మల్లాడి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం నగర్ చెరువుగట్టు పై ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ఏలూరు స్థానిక తంగెళ్ళమూడి సీతారాం నగర్ చెరువుగట్టుపై నూతనంగా నిర్మించబడిన శ్రీ గణేశ దుర్గ రామ మందిర్ ప్రాంగణం నందు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి డివిజన్ ఇంచార్జ్,తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణాష్టమిని పురాణాల ప్రకారం మధురలో అధర్మాన్ని పెంచిన కంసుడిని సంహరించి ధర్మాన్ని స్థాపించేందుకు శ్రీ మహావిష్ణువు శ్రీ కృష్ణుడుగా అవతరించారు అన్నారు. భగవద్గీతలో శ్రీ కృష్ణుడు చెప్పినట్లు ధర్మం క్షీణించి అధర్మం పెరిగినప్పుడు ధర్మాన్ని రక్షించేందుకు భగవంతుడు అవతరిస్తాడని అన్నారు. అందుకే కృష్ణాష్టమి రోజున ధర్మం,భక్తి,సత్యం,ప్రేమకు ప్రతీకగా శ్రీ కృష్ణుడిని ఆరాధిస్తారన్నారు. ఈ రోజున భక్తులందరూ ఉపవాసంతో ప్రత్యేక పూజలు,భజనలతో శ్రీకృష్ణుని లీలలు స్మరించుకోవడం వంటివి దేశమంతటా నిర్వహిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ఉట్టు కొట్టి న విజేతలకు బహుమతులను అందజేశారు.

# మేముసైతం ద్వారా 24 మంది విద్యార్థులకు 2 లక్షల 60 వేల చెక్కులు పంపిణీ



కాకినాడ, సెప్టెంబర్ 5:(జిఎస్ బి వార్త) మేము సైతం సేవా సంఘం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో సంఘం మొదటి ఏడాది పూర్తి అయిన సందర్భంగా 10వ తరగతిలో 500 మార్కులు పైగా సాధించిన 24 మంది విద్యార్థులకు 10 వేల రూపాయలు చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. శనివారం జగన్నాథపురం ఘాటీ సెంటర్లో ఉన్న జిఎంసి బాలయోగి పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే విద్యార్థులకు చెక్కులతో పాటు పాఠశాలకు ఒక కంప్యూటర్ బహూకరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారిని వేదిక మీద మేము సైతం అధ్యక్షుడు దుగ్గన నాగరాజు (బాబ్జి) శాలువాతో సత్కరించారు. కులాలతో సంబంధం లేకుండా ప్రతిభ చూపిన వారికి విద్యా ప్రోత్సాహం అందించామని బాబ్జి చెప్పారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సహాయార్థ నిమిత్తం ఇద్దరు పీఆర్వోలను ఏర్పాటు చేసామని వారి సేవలను వినియోగించుకోవాలని బాబ్జి చెప్పారు. తాము విద్య, వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కొండమూరి గంగాధర్, ఎల్ టిక్కూ, ప్రెసింగి ఆదినారాయణ, ఆకుల వెంకట రమణ, పెద్దాడ సుబ్బారాయుడు, బొబ్బిలి గోవిందు, సబ్బతి ఫణీశ్వర రావు, డోకుబుర్ర భద్రం, జ్యోతుల రాంబాబు, యెనిమిరెడ్డి మాలకొండయ్య , దేగల రమేష్, గుత్తుల రమణ, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, నందికోళ్ల అంజిబాబు, పేపకాయల రామకృష్ణ, చిలుకూరి రామ్ కుమార్, షేక్ ఇస్మాయిల్, అనిశెట్టి రామకృష్ణ, బడే వెంకట కృష్ణ, పంపన రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు....

# సరస్వతి విద్యానికేతన్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం..



కోరుకొండ సెప్టెంబర్ 5 (జి ఎస్ బి వార్త) : కోరుకొండ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా కరస్పాండెంట్ పెనకటి గంగాధరరావు ఆధ్వర్యంలో జరిగింది. సుమారు 110 మంది ఉపాధ్యాయుల ను మరికొంతమంది బోధ నేతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ చేసినటువంటి పలువురు ఉపాధ్యాయులను సరస్వతి విద్యానికేతన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పెనకటి గంగాధరరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తమ పాఠశాలలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమము లో పెనకటి శివాజీ, పెద్దింటి మోహనరంగా ప్రసాద్ జి .వి. ఎస్. రవీంద్ర, సింగర్ వెంకటేశ్వరరావు, లయన్ తాటిపాక శ్రీహరి రావు, లయన్ నాళం శివరామకృష్ణ, యం. రవికుమార్ పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అయినాపురంలో రూ.8 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం

## అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందుకు సాగుతోంది: ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు



ముమ్మిడివరం: సెప్టెంబర్ 05( జీఎస్ బి వార్త )ముమ్మిడివరం మండలం అయినాపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముమ్మిడివరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ దాట్ల బుచ్చిబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గ్రామీణ రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ముమ్మిడివరం--కాట్రేనికోన (వయా అయినాపురం) ఆర్‌అండ్‌బీ రహదారి అభివృద్ధి పనులను రూ.7.59 కోట్ల వ్యయంతో చేపట్టగా, అలాగే ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా రూ.62.14 లక్షలతో చేపట్టిన పనులు, పీఆర్ ప్రాజెక్టు ద్వారా రూ.1.31 లక్షలతో నిర్మించిన బడవ రోడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ సభలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం అనేక సమస్యలను ఎదుర్కొందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రానికి ఆ పాలన నుంచి విముక్తి కలిగిందని బుచ్చిబాబు పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం భారీ విజయాన్ని సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోలకోటి దొరబాబు, దాట్ల పృథ్వి, కాకర్లపూడి రాజేష్, అర్థాని శ్రీనివాస్, చిక్కాల అంజిబాబు, బొంతు నాగరాజు, చిక్కాల బాబులు, యనమదల సుబ్బారావు, ఇందుకూరి పాండురంగరాజు, మట్ట సత్తిబాబు, సబ్బతి డేవిడ్ రాజు, బొక్క ధర్మరావు, సానబోయిన శ్రీనివాసరావు, గోదాసి పుండరీష్, దూడల స్వామినాయుడు, గుద్దటి జమీ, ఏఎంసీ చైర్మన్ భాగ్యశ్రీ, బద్రి రమాదేవి, అయ్యల రమేష్, చెల్లి బాలు, పచ్చమట్ల రామకృష్ణంరాజు, కాట్రూ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దున్న వీరభద్రరావు సన్మానం




యు కొత్తపల్లి సెప్టెంబరు 5 (జి ఎస్ బి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి(గురుపూజోత్సవం) ను పురస్కరించుకుని కొత్తపల్లి లో వి వి ఎస్ విద్యాసంస్థల అధినేత అనిశెట్టి కృష్ణారెడ్డి కుతుకుడుమిల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు దున్న వీరభద్రరావుకు దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీవీఎస్ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు

# బ్యాడ్మింటన్ కోచ్ చిన్నారికి సత్కారం



కాకినాడ, సెప్టెంబర్ 5:(జిఎస్ బి వార్త) : తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే, గురువు భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా అడుగులు వేయిస్తారు. తన జ్ఞానాన్ని పంచుతూ, వెలుగు బాటలు చూపించే గురువులకు నమస్కరించడం రివాజు. గురుపూజోత్సవం సందర్భంగా సవం శనివారం కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ప్రాంగణంలో ఇండోర్ బాడ్మింటన్ స్టేడియంలో గురు పూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాడ్మింటన్లో తన అపార అనుభవంతో తమకు శిక్షణనిస్తూ, విద్యలో ఆరితేరేలా శిక్షణ ఇస్తున్న కోచ్ సత్తి వెంకట సుధ నారాయణరావు (చిన్నారి)ని పలువురు క్రీడాకారులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా కోచ్ చిన్నారి మాట్లాడుతూ క్రీడల వల్ల మాసిన ఉల్లాసమే కాకుండా శారీరక దృఢత్వం కలుగుతుందని ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ క్రీడలు దినచర్యలో భాగంగా చేసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు,శిక్షణ పొందుతున్న చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐ. పోలవరం పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

## విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకం



ఐ. పోలవరం సెప్టెంబర్ 05( జీఎస్ వార్త) : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఐ. పోలవరం శ్రీ వేగిరాజు నారాయణరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తు నిర్మాణానికి ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు. సమాజానికి మంచి పౌరులను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ గురువుల పట్ల తమకున్న గౌరవాన్ని చాటుకున్నారు. పాఠశాల ఆవరణలో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీధి సురేష్ బాబు, పాఠశాల కో-ఆప్టెడ్ మెంబర్ సాగిరాజు సూరిబాబు రాజు, విద్యా కమిటీ చైర్మన్ గోలిశెట్టి వీర్రాజు, ఇందుగుల సూరిబాబు, ర్యాలీ ప్రకాష్తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



రాజమహేంద్రవరం (జీఎస్ బి వార్త) : వ్యవసాయ కళాశాల, రాజమహేంద్రవరంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ కళాశాల, రాజమహేంద్రవరంలో విద్యార్థుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం గురువు -- శిష్యుల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమం సాగింది. కార్యక్రమంలో భాగంగా తొలుత భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి కళాశాల అసోసియేట్ డీన్ డా. కేవీ రమణమూర్తి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పుష్పమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డా. కేవీ రమణమూర్తి మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి అందించిన విశిష్ట సేవలను, ఆయన విద్యా తత్వాన్ని వివరించారు. ఉపాధ్యాయ దినోత్సవం ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రతి వ్యక్తి జీవితంలో గురువు పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మనకు జ్ఞానాన్ని అందించి, ఆదర్శంగా నిలిచి, సరైన మార్గంలో నడిపించే ప్రతి వ్యక్తి గురువేనని అన్నారు. అదే విధంగా జీవితాంతం ప్రతి వ్యక్తిలో ఒక విద్యార్థి నేర్చుకుంటూనే ఉంటాడని పేర్కొన్నారు. అనంతరం అధ్యాపకులు ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యత, గురువు -- విద్యార్థి అనుబంధం, విద్యార్థుల విద్యా ప్రగతి, వ్యక్తిత్వ వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర తదితర అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. తదుపరి విద్యార్థులు తమ అధ్యాపకులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వివిధ వినోదాత్మక ఆటల పోటీలను నిర్వహించారు. అధ్యాపకులతో తమకున్న ఆత్మీయ అనుబంధాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రత్యేకంగా రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. తమ విద్యాభివృద్ధితో పాటు వ్యక్తిత్వ వికాసానికి అధ్యాపకులు అందించిన మార్గదర్శకత్వాన్ని స్మరించుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అధ్యాపకులను ఘనంగా సన్మానించి, వారిపై తమకున్న గౌరవాభిమానాలను చాటుకున్నారు. గురువుల పట్ల విద్యార్థుల కృతజ్ఞత, విద్యార్థుల పట్ల అధ్యాపకుల ఆప్యాయతను ప్రతిబింబించిన ఈ వేడుకలు నిర్వహించారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఐ.పోలవరం మండల ఉపాధ్యాయులు

ఐ.పోలవరం, సెప్టెంబర్ 5:( జీఎస్ బి వార్త )డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గోదావరి భవన్‌లో శనివారం నిర్వహించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఐ.పోలవరం మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. ఐ.పోలవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ నక్కా ప్రసాద్ కుమార్కు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు లభించింది. అలాగే మండల ప్రజా పరిషత్ పాఠశాల, పల్లిపాలెం ఉపాధ్యాయులు జున్నుపూడి సుకుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇరువురు అవార్డులను స్వీకరించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాలల పురోగతికి వారు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ అవార్డులు లభించడం పట్ల ఐ.పోలవరం మండల విద్యా వర్గాల్లో హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి-1 మోర్తా డేవిడ్, స్థానిక హైస్కూల్ హెచ్ఎం వీధి సురేష్ బాబు, ఎస్టీయూ, యూటీఎఫ్, ఏపీటీఎఫ్ నాయకులు అవార్డు గ్రహీతలను అభినందించారు. అలాగే సీఆర్ఎంటీలు, వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకోవడం ద్వారా ఐ.పోలవరం మండలానికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## మూవీ రివ్యూ : రంభ ఊర్వశి మేనక




'రంభ ఊర్వశి మేనక' మూవీ రివ్యూ నటీనటులు: అల్లరి నరేష్– సురభి– వీకే నరేష్– శ్రీనివాసరెడ్డి– వెన్నెల కిషోర్– రాశి సింగ్– విష్ణు ప్రియ– ప్రీషా సింగ్– తారక్ పొన్నప్ప– రచ్చ రవి–హరితేజ తదితరులు సంగీతం: చేతన్ భరద్వాజ్ ఛాయాగ్రహణం: రామ్ రెడ్డి నిర్మాతలు: రాజేష్ దండ– నిమ్మకాయల ప్రసాద్ రచన–దర్శకత్వం: చంద్రమోహన్ చింతాడ సెకండ్ ఇన్నింగ్స్ లో 'నాంది' సినిమాతో విజయాన్నందుకున్నప్పటికీ.. ఆ తర్వాత ట్రాక్ తప్పాడు అల్లరి నరేష్. సీరియస్ సినిమాలు కొన్ని తేడా కొట్టాక ఒకప్పుడు తనకు అనేక విజయాలందించిన కామెడీ జానర్లో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు నరేష్. ఈ కోవలో చేసిన సినిమానే.. రంభ ఊర్వశి మేనక. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అల్లరోడు కోరుకున్న విజయాన్ని అందించేలా ఉందా? చూద్దాం పదండి. కథ: సూరి (అల్లరి నరేష్) రాజమండ్రికి దగ్గర్లో ఉండే పెద్ద బాణాపురం అనే ఊరికి చెందిన కుర్రాడు. అతడికి పూర్వీకుల నుంచి వచ్చిన 'రంభ ఊర్వశి మేనక' అనే డ్రామా కంపెనీ ఉంటుంది. ఆ పూర్వీకుల నుంచే అతడికి ఒక మహిమలున్న పుస్తకం అందుతుంది. దాని మీద ముగ్గును సరిగ్గా తీస్తే రంభ–ఊర్వశి–మేనక ప్రత్యక్షమై వరాలు ఇస్తారని చెప్పిన బాబాయి మాటను నమ్మి ఏ పనీ చేయకుండా.. ఆ ముగ్గు గీసే ప్రయత్నాల్లో ఉంటాడు సూరి. అనేక ప్రయత్నాల తర్వాత అతను కోరుకున్నట్లే రంభ– ఊర్వశి– మేనక ప్రత్యక్షమవుతారు కానీ.. వారి శక్తులను మాత్రం కోల్పోతారు. అదే సమయంలో సూరి తల్లి తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రి పాలవగా..శక్తి హీనులైన రంభ.. ఊర్వశి.. మేనకలను నెల రోజుల పాటు జాగ్రత్తగా కాపాడితే ఆ తర్వాత వారి అనుగ్రంతో తన సమస్యలు తీర్చుకునే అవకాశముంటుందని సూరికి తెలుస్తుంది. ఈ స్థితిలో అతనేం చేశాడు.. రంభ–ఊర్వశి–మేనకలను నెల రోజుల పాటు ఎలా మేనేజ్ చేశాడు.. వారి వల్ల అతను పడ్డ పాట్లేంటి.. చివరికి తన సమస్యలన్నీ తీరాయా లేదా అన్నది తెర మీదే చూసి తెలుసుకోవాలి.

కథనం–విశ్లేషణ: 'రంభ ఊర్వశి మేనక'లో దివి నుంచి భువికి దిగి వచ్చిన ముగ్గురు దేవతలు తమ మహిమల్ని కోల్పోయిన పరిస్థితిలో హీరోకు ఎలా సాయపడదామా అని ఆలోచిస్తారు. అలా ఆలోచిస్తే.. తమ దగ్గర మహిమలు లేకపోయినా నృత్య ప్రతిభ ఉంది కదా అని హీరో డ్రామా కంపెనీ కోసం డ్యాన్స్ చేయడానికి రెడీ అవుతారు. మరి ఈ ముగ్గురూ ఎంత గొప్పగా డ్యాన్స్ చేస్తారా అని చూస్తే.. స్టేజ్ మీద వాళ్లు చేసేదేమో ఫక్తు రికార్డింగ్ డ్యాన్స్. దేవతల్ని ఐటెం గర్ల్స్ లాగా మార్చి అలాంటి కుప్పిగెంతులు వేయించాలన్న ఆలోచనే విడ్డూరం అంటే.. వీళ్ల గెంతుల తాలూకు వీడియో యూట్యూబ్ లో తెగ వైరల్ అయిపోయి హీరో అకౌంట్లోకి లక్షలు లక్షలు వచ్చి పడిపోవడం ఇంకా విచిత్రం. ఒకవైపేమో ఓ పెద్ద ఆడియో కంపెనీ అగ్రిమెంట్ ఆఫర్ చేస్తుంది. ఇంకోవైపేమో ఒక పేరున్న టీవీ ఛానెల్ ఒక పాపులర్ షోలో ఛాన్సిచ్చేస్తుంది. కామెడీ సినిమాల్లో లాజిక్కులు వెతక్కూడదన్నది నిజమే అయినా.. 2026లో ఇలాంటి సీన్లు పెట్టి ప్రేక్షకులను ఎలా మెప్పించగలం అనుకున్నారన్నది ప్రశ్నార్థకం. 'రంభ ఊర్వశి మేనక' ఎంత సిల్లీగా నడుస్తుందనడానికి ఇదొక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి వెటకారపు సీన్లు సినిమాలో కోకొల్లలు. అల్లరి నరేష్ ఒకప్పుడు తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించిన మాట వాస్తవం. అతడికో మంచి హిట్ పడాలని అందరూ కోరుకుంటారన్నది నిజం. కానీ అతడి కామెడీ సినిమాలు ప్రేక్షకులకు మరీ మొహం మొత్తేయడం వల్లే అతను ఆ జానర్ వదిలేసి సీరియస్ సినిమాల వైపు మళ్లాడన్నది గుర్తుంచుకోవాల్సిన విషయం. ఒకసారి కామెడీ ఇమేజ్ పక్కన పెట్టి సీరియస్ సినిమాలు చేయడం మొదలుపెట్టాక అతణ్ని చూసే దృష్టికోణం మారిపోయింది. మళ్లీ ఇప్పుడు అతను కామెడీ ట్రై చేస్తున్నా ముందులా నవ్వులు పండట్లేదని 'ఆ ఒక్కటీ అడక్కు'తోనే రుజువైంది. ఒకవేళ కామెడీ ట్రై చేసినా.. ఇప్పటి ట్రెండుకు తగ్గ కథను ఎంచుకుని డిఫరెంటుగా ఏదైనా ప్రయత్నించాలి కానీ.. దశాబ్దాల ముందు రావాల్సిన కథను తీసుకుని ఆ కాలం నాటి కామెడీనే ట్రై చేస్తే ఇప్పటి ప్రేక్షకులు ఏం కనెక్ట్ అవుతారు? హీరో డిమాండు మేరకు దేవుళ్లు దిగి వచ్చి అతడితో పాటు ప్రయాణం సాగిస్తూ.. ఈ క్రమంలో అతడిలో పరివర్తన కలిగించడం అన్నది బాగా అరిగిపోయిన ఫార్ములా. ఇలాంటి కథను ఎంచుకోవడం తప్పు కాదు కానీ.. ట్రీట్మెంట్ అయినా కొత్తగా ఉండేలా చూసుకోవాల్సింది. క్రేజీ సీన్లు రాసుకుని.. కామెడీ పండించే ప్రయత్నం చేయాల్సింది. కానీ చంద్రమోహన్ చింతాడ కథ మాత్రమే కాదు.. నరేషన్ కూడా పాత చింతకాయ పచ్చడి స్టయిల్లోనే సాగింది. ఎప్పుడో 'యమలీల' సినిమాలో వాడేసిన "మానవా మానవా" అంటే.. "మానను గాక మానను" అనే డైలాగ్.. "హతవిధీ" అంటే.. "ఇది ఆ వీధి కాదు" లాంటి సంభాషణ.. ఇలాంటి పంచులతో ఈ తరం ప్రేక్షకులను మెప్పించగలం అనుకోవడం ఆశ్చర్యంగా అనిపిస్తుంది. 'రంభ ఊర్వశి మేనక'లో అస్సలు కామెడీ పండలేదని కాదు. సీనియర్ నరేష్ పాత్రతో అక్కడక్కడా కొంత నవ్వించగలిగారు. ముఖ్యంగా సెకండాఫ్ లో రంభ ఊర్వశి మేనకల సంగతేంటో తేల్చడానికి ఊరి జనం అంతా వచ్చినపుడు.. వచ్చే ఒక ఎపిసోడ్లో కామెడీ వర్కవుట్ అయింది. కానీ ఇలాంటి ఒకటీ అరా సన్నివేశాలతో ప్రేక్షకుడు సంతృప్తి చెందలేడు. నాన్ స్టాప్ నవ్వులుంటేనే కామెడీ సినిమా క్లిక్ అవుతుంది. కానీ 'రంభ ఊర్వశి మేనక'లో ఓల్డ్ ట్రీట్మెంట్ వల్ల చాలా సన్నివేశాలు ప్రేక్షకులకు అసహనమే కలిగిస్తాయి. ఇందులో ఇచ్చిన మెసేజ్ ఎన్నో వందల సినిమాల్లో చూసిందే. ఈ మాత్రం దానికి ఇంత డ్రామా అవసరమా అన్నట్లుగా నడుస్తుందీ సినిమా. ఆరంభ సన్నివేశాలతోనే ఈ సినిమా ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెట్టబోతోందని అర్థమైపోతుంది. ఔట్ డేటెడ్ కామెడీ సీన్లతో బండి నడవడం కష్టమవుతుంది. ఆ రంభ ఊర్వశి మేనక వచ్చేస్తే అయినా కథనం ఊపందుకుంటుందేమో అని చూస్తాం. కానీ వాళ్లు వచ్చాక కూడా పెద్దగా కదలిక ఉండదు. దేవతలు భూమి మీదికి వచ్చాక క్రేజీ సీన్లతో ఈ కథను నడిపించే అవకాశమున్నా సరిగా ఉపయోగించుకోలేదు. బంధనాలు వేసి కట్టేసినట్లుగా తయారు చేశారు ఆ పాత్రలను. అవంత నామమాత్రంగా తయారైపోయాయి. ఇక హీరోయిన్ ట్రాక్ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. మరీ బోరింగ్ గా సాగే ప్రథమార్ధంతో పోలిస్తే ద్వితీయార్ధం కొంచెం బెటర్ అనిపించినా.. ప్రేక్షకుల్లో జోష్ అయితే తెప్పించలేకపోయింది. కామెడీ నుంచి చివర్లో కథ ఎమోషనల్ టర్న్ తీసుకున్నా అది కూడా రొటీన్ గానే అనిపిస్తుంది. లాజిక్కులతో సంబంధం లేకుండా కన్వీనియెంట్ గా రాసుకున్న సన్నివేశాలతో చాలా సాధారణంగా ముగుస్తుంది 'రంభ ఊర్వశి మేనక'. అల్లరి నరేష్ మళ్లీ ఫుల్ లెంగ్త్ కామెడీ ఫిలిం ట్రై చేశాడు కానీ.. నవ్వించడంలో మాత్రం ఫెయిలయ్యాడు. నటీనటులు: అల్లరి నరేష్ సూరి పాత్రను పండించడానికి సిన్సియర్ ఎఫర్ట్ పెట్టాడు. క్యారెక్టర్ కు తగ్గట్లు నటించాడు. కానీ ఒకప్పటిలా మాత్రం తన కామెడీ పేలలేదు. గతంలో అతణ్ని చూడగానే నవ్వొచ్చేది. ఇప్పుడా ఫీలింగ్ లేకపోవడం మైనస్. ఒకప్పుడు చేసిందే ఇప్పుడు చేస్తే వర్కవుట్ కాలేదు. హీరోయిన్ సురభి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. అందరూ మరిచిపోయిన అమ్మాయిని తీసుకొచ్చి సినిమాలో 'ఔట్ డేట్' ఫీల్ ను ఇంకా పెంచారు. రంభ– ఊర్వశి– మేనక పాత్రల్లో రాశి సింగ్– విష్ణుప్రియ– ప్రీషా సింగ్ చూడ్డానికి బాగున్నారు. ఆ పాత్రలకు సరిపోయారు. కానీ నటన పరంగా ఎవరి గురించీ ప్రత్యేకంగా చెప్పుకోవడానికి ఏమీ లేదు. సీనియర్ నరేష్.. తన వంతుగా నవ్వించడానికి గట్టి ప్రయత్నమే చేశాడు. కొన్నిచోట్ల కితకితలు పెట్టగలిగాడు. వెన్నెల కిషోర్ ఇంద్రుడి పాత్రను కొత్త కోణంలో చూపించడానికి ప్రయత్నించాడు. మొదట్లో క్రేజీగా అనిపించే ఆ పాత్ర తర్వాత విసిగిస్తుంది. శ్రీనివాసరెడ్డి.. హరితేజ.. తారక్ పొన్నప్ప.. గోపరాజు రమణ.. సహాయ పాత్రల్లో ఓకే అనిపించారు. సాంకేతిక వర్గం: 'రంభ ఊర్వశి మేనక'లో ప్రొడక్షన్ వాల్యూస్ జస్ట్ ఓకే అనిపిస్తాయి. ఇంద్రలోకపు సన్నివేశాలు.. హీరో ఇంట్లో సీన్లు ఓకే కానీ.. హీరో హీరోయిన్ల చిన్నప్పటి సన్నివేశాలను చిన్న పిల్లలతో తీయకుండా ఏఐతో లాగించేయడం చిత్రంగా అనిపిస్తుంది. సాంకేతిక విభాగాల పనితీరు ఒక మోస్తరుగా అనిపిస్తుంది. చేతన్ భరద్వాజ్ పాటల్లో ఏదీ గుర్తుంచుకునేలా లేదు. నేపథ్య సంగీతం పర్వాలేదు. రామ్ రెడ్డి ఛాయాగ్రహణం ఓకే. ఇక రచయిత–దర్శకుడు చంద్రమోహన్ చింతాడ.. ఎంచుకున్న కథే చాలా పాత తరహాది కాగా.. ట్రీట్మెంట్ కూడా అందుకు తగ్గట్లే సాగింది. ఒకప్పుడు అల్లరి నరేష్ కామెడీ సినిమాలు బాగా నడిచిన రోజుల్లో ఈ కథను ట్రై చేస్తే బాగుండేది. ఈ రోజుల్లో మాత్రం ఇలాంటి కథ.. ఈ తరహా నరేషన్ తో మెప్పించడం చాలా కష్టం.

## స్క్రీన్ కౌంట్ పైనే సక్సెస్ ఆధారపడి ఉందా?



చిన్న సినిమాలకు కంటెంట్ ఎంత ముఖ్యమో.. థియేటర్లలో దక్కే స్క్రీన్లు, షో టైమింగ్స్ కూడా అంతే కీలకం. సినిమా విడుదలకు ముందు మంచి బజ్ రావడం, ప్రేక్షకుల్లో ఇంట్రెస్ట్ పెరగడం ఒక ఎత్తైతే.. ఆ ఆసక్తిని థియేటర్లకు తీసుకురావడం మరో ఎత్తు. ఇప్పుడు సహా సినిమా విషయంలో ఇదే విషయం హాట్ టాపిక్ గా మారింది. శివ కుమార్ కాసారం, శ్వేతా లక్ష్మణ్ జంటగా నటించిన సహా సినిమా సెప్టెంబర్ 4న థియేటర్లలోకి వచ్చింది. విడుదలకు ముందే సినిమాపై కొంత బజ్ ఏర్పడింది. మూవీ టీమ్ చేసిన ప్రమోషన్స్ కారణంగా మూవీకి ఆడియన్స్ లో మంచి బజ్ వచ్చింది. ముఖ్యంగా యూత్ లో సినిమాపై ఆసక్తి కనిపించిందని మూవీ టీమ్ చెబుతోంది. దీంతో ప్రీమియర్స్ కు కూడా చెప్పుకోదగ్గ రెస్పాన్స్ వచ్చింది. అయితే సినిమా థియేటర్లలోకి వచ్చిన తర్వాత మరో సమస్య ఎదురైనట్లు తెలుస్తోంది. ఓటీటీ, శాటిలైట్ చానల్స్‌కి యూట్యూబ్ బిగ్ షాక్..! సినిమాకు ఎక్కువగా మార్నింగ్, మ్యాట్నీ షోలు కేటాయించడం వల్ల కలెక్షన్లపై ప్రభావం పడే అవకాశం ఉందని మూవీ టీమ్ చెబుతోంది. సాధారణంగా యూత్ సినిమాలు చూసేందుకు సాయంత్రం, రాత్రి వేళల్లో ఎక్కువగా థియేటర్లకు వస్తుంటారు. అలాంటి ప్రైమ్ టైమింగ్స్ లో ఎక్కువ షోలు దక్కితే సినిమాకు కలెక్షన్లు పెరిగే అవకాశం ఉంటుంది. ఇక్కడే సహాకు స్క్రీన్ కౌంట్ కీలకంగా మారింది. ప్రేక్షకుల్లో ఆసక్తి ఉన్నప్పటికీ థియేటర్లు, షోలు తక్కువగా ఉంటే సినిమా ఎంతవరకు ముందుకు వెళ్తుందన్నది ప్రశ్నగా మారుతుంది. ముఖ్యంగా చిన్న సినిమాలకు తొలి వీకెండ్ చాలా కీలకం. మొదటి 2–3 రోజుల్లో మంచి ఆక్యుపెన్సీ వస్తే థియేటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ప్రేక్షకులకు అందుబాటులో లేకపోతే.. ఆసక్తి ఉన్నవారూ మరో సినిమావైపు వెళ్లే పరిస్థితి ఉంటుంది. ఎక్కువ స్క్రీన్లు, సరైన షో టైమింగ్స్ దక్కితే సినిమా మరింత మందికి చేరే అవకాశం ఉంటుంది. అయితే ఇది సహా సినిమాకు మాత్రమే ఎదురైన సమస్య కాదు. ప్రస్తుతం ఒకేసారి పలు సినిమాలు థియేటర్లలో పోటీ పడుతున్నాయి. దీంతో స్క్రీన్ల కోసం పోటీ పెరిగింది. ఇటీవల కొన్ని సినిమాలు కూడా థియేటర్లు, షో టైమింగ్స్ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. కాబట్టి స్క్రీన్ల కొరతను కేవలం సహా సినిమాకు సంబంధించిన సమస్యగా చూడలేం. మరోవైపు ప్రేక్షకుల నుంచి వచ్చే మౌత్ టాక్ కీలకమే. రివ్యూలు మిక్స్ డ్ గా ఉన్నప్పటికీ.. యువత నుంచి పాజిటివ్ రెస్పాన్స్ పెరిగితే సినిమా నిలబడే అవకాశం ఉంటుంది. మణిరత్నం తీసుకున్న డెసిషన్ వెనుక అసలు ప్లాన్ ఏంటి? ప్రేక్షకుల ఆసక్తి కలెక్షన్లుగా మారితే థియేటర్ల సంఖ్య పెరిగే అవకాశముంది. అందుకే ప్రస్తుతం సహా విషయంలో అసలు ప్రశ్న సినిమా ఎలా ఉందన్నదానికంటే.. ప్రేక్షకులకు సినిమా ఎంత ఈజీగా అందుబాటులో ఉందన్నదిగా మారింది. మంచి టాక్ ఉన్న సినిమాకు స్క్రీన్లు పెరిగితే కలెక్షన్లు కూడా పెరగొచ్చు. కానీ స్క్రీన్లు, ముఖ్యంగా ప్రైమ్ టైమ్ షోలు పరిమితంగా ఉంటే ఆ ఎఫెక్ట్ బాక్సాఫీస్ పై కనిపించే అవకాశం ఉంటుంది. మరేం జరుగుతుందో అంతా వేచి చూడాలి.

## గణేష్ హడావుడిలో 'ఎపిక్' యూత్‌ను పట్టుకుంటుందా?



సంక్రాంతి, దసరా లాంటి సీజన్లలో పెద్ద సినిమాల మధ్య స్క్రీన్స్ కోసం పోటీ గట్టిగానే ఉంటుంది. సితార ఎంటర్టైన్‌మెంట్స్ మాత్రం యూత్ సినిమాలకు ప్రతిసారి ఆ రద్దీనే పట్టుకోవడం లేదు. ఇప్పుడు ఆనంద్ దేవరకొండ 'ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్'ను సెప్టెంబర్ 11న తీసుకొస్తున్నారు. పెద్ద స్టార్ సినిమా కాదు. కానీ డేట్ కూడా మరీ డ్రైగా లేదు. మూడు రోజులకే వినాయక చవితి ఉంది. సితారకు ఇలాంటి రిలీజ్‌లు కొత్త కాదు. 'డీజే టిల్లు' ఫిబ్రవరిలో వచ్చి పెద్ద హిట్ అయింది. అప్పటికి సిద్ధు జొన్నలగడ్డకు మార్కెట్ కూడా లేదు. తర్వాత 'టిల్లు స్క్వేర్'ను మార్చి చివర్లో రిలీజ్ చేసి వంద కోట్లకు పైగా గ్రాస్ చూసింది. 'మ్యాడ్'ను కూడా అక్టోబర్ మొదటి వారంలో కొత్త కుర్రాళ్లతో తీసుకొచ్చారు. అక్కడ కాలేజ్ కామెడీ పట్టుకోవడంతో సినిమా నిలబడింది. 'ఎపిక్' విషయంలో మాత్రం పండగ ఉందని పూర్తిగా హాలిడే అడ్వాంటేజ్ అనుకోలేం. వినాయక చవితి ముందు రోజులంటే ముఖ్యంగా యూత్ గణేష్ విగ్రహాలు తీసుకురావడం, మండపాలు సిద్ధం చేయడం, ఫ్రెండ్స్‌తో ఏర్పాట్లు చేయడంలో ఉంటారు. సినిమా టార్గెట్ కూడా ఎక్కువగా అదే యూత్ కాబట్టి వాళ్లను థియేటర్ వరకు తీసుకురావడం అసలైన టాస్క్. పండగ మూడ్ థియేటర్లకు ప్లస్ కావచ్చు కానీ ఈ గణేష్ ఫెస్టివల్ కాస్త వేరు. పైగా సెప్టెంబర్ 11 వీకెండ్ ఖాళీగా లేదు. కార్తి 'సర్దార్ 2', 'మండాడి', 'మారెమ్మ', 'మహేంద్రగిరి వారాహి' కూడా రెండు రోజుల గ్యాప్‌లోనే వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మొదటి రోజే షోలు పంచుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా 'సర్దార్ 2'కు కార్తి మార్కెట్ ఉండటంతో మల్టీప్లెక్సులలో పోటీ తప్పదు. 'ఎపిక్'కు తనవైపు కొన్ని బజ్ పాయింట్లు ఉన్నాయి. చాశ్రీంశీ =ముం – ఓటీటీ, శాటిలైట్ చానల్స్‌కి యూట్యూబ్ బిగ్ షాక్..! బేబీ తర్వాత ఆనంద్, వైష్ణవి చైతన్య మళ్లీ కలిసి వస్తున్నారు. ఆదిత్య హాసన్‌కు '90స్'తో ఇప్పటికే గుర్తింపు ఉంది. పైగా అదే కథ ప్రపంచాన్ని ఇప్పుడు పెద్ద తెరకు తీసుకొస్తున్నాడు. అందుకే మొదటి రోజు ఓపెనింగ్ మొత్తం హీరో మార్కెట్ మీదే ఉండాల్సిన పరిస్థితి లేదు. ఇక సెప్టెంబర్ 24న నాని 'ది ప్యారడైజ్' వస్తోంది. అప్పటికి బాగా ఆడుతున్న సినిమాలకే షోలు నిలబడతాయి. 'ఎపిక్'కు దాదాపు రెండు వారాల ముందస్తు రన్ దొరుకుతోంది. గణేష్ హడావుడి అలాగే మిగతా సినిమాల పోటీ మధ్య గట్టిగా నిలదొక్కుకోవాలి. మొదటి వీకెండ్‌లో యూత్‌ను పట్టుకుంటేనే ఆ రెండో వారానికి మంచి స్క్రీన్స్ చేతిలో ఉంటాయి.

## జతకలిస్తే హిట్టే.. ఈసారీ 'వెన్నెల'కి కలిసొస్తుందా?

టాలీవుడ్ లో కొన్ని కాంబినేషన్లకు స్పెషల్ క్రేజ్ ఉంటుంది. హీరో, హీరోయిన్ కలిసి కనిపిస్తే చాలు.. ఆ కాంబోపై అంచనాలు పెరిగిపోతాయి. అలాంటి జోడీల్లో నాని, కీర్తి సురేష్ జంట కూడా ఒకటి. ఇప్పటివరకు వీరిద్దరూ కలిసి నటించిన రెండు సినిమాలు మంచి విజయాలు అందుకున్నాయి. ఇప్పుడు మూడోసారి ఆ జోడీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే ఈసారి కీర్తి కంప్లీట్ హీరోయిన్ గా కనిపించడం లేదు. మరి నాని–కీర్తి కాంబో సెంటిమెంట్ మరోసారి వర్కౌట్ అవుతుందా? అనేదే ఆసక్తికరంగా మారింది. నాని, కీర్తి సురేష్ తొలిసారి నేను లోకల్ సినిమాలో జంటగా కనిపించారు. 2017లో వచ్చిన ఆ మూవీ యూత్ ను బాగా ఆకట్టుకుంది. ముఖ్యంగా నాని, కీర్తి మధ్య కెమిస్ట్రీ మెయిన్ అట్రాక్షన్ గా నిలిచింది. బాక్సాఫీస్ దగ్గర మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత ఆ కాంబినేషన్ కు మరింత క్రేజ్ తీసుకొచ్చిన సినిమా దసరా. 2023లో శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన ఆ సినిమాలో నాని ధరణిగా, కీర్తి వెన్నెలగా నటించారు. రా అండ్ రస్టిక్ కథకు వీరిద్దరి పెర్ఫార్మెన్స్ బలంగా నిలిచింది. ముఖ్యంగా వెన్నెల రోల్ కీర్తి కెరీర్ లో గుర్తుండిపోయే పాత్రగా మారింది. చమ్కీల అంగీలేసి పాటతో పాటు నాని–కీర్తి జోడీకి కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు ఇదే కాంబో మరోసారి సందడి చేస్తోంది. నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి చేస్తున్న ది ప్యారడైజ్ లో కీర్తి సురేష్ పూర్తి స్థాయి హీరోయిన్ గా నటించడం లేదు. అయితే ఏష నాగుల కట్టమీద అనే ఫోక్ మాస్ సాంగ్ లో ఆమె ప్రత్యేకంగా కనిపించారు. ఆ పాటను ప్రస్తుతం దసరాలోని చమ్కీల అంగీలేసితో కలిపి ప్రమోట్ చేస్తుండటం ఆసక్తిని పెంచుతోంది. తాజాగా నాని, కీర్తి కలిసి



కనిపించిన ప్రమోషనల్ వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో వెన్నెల మోమోరీస్ ను మరోసారి గుర్తు చేసుకుంటున్న ఫ్యాన్స్.. ఈసారీ నాని–కీర్తి కాంబినేషన్ కలిసొస్తుందంటూ చర్చించుకుంటున్నారు. మరోవైపు కీర్తికి ప్యారడైజ్ సక్సెస్ కావడం కీలకమే. గత కొంతకాలంగా ఆమె నటించిన కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాలు అందుకోలేకపోయాయి. ముఖ్యంగా ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో పాటు కొన్ని పెద్ద ప్రాజెక్టులూ నిరాశపరిచాయి. దీంతో ఇప్పుడు నాని లాంటి క్రేజ్ ఉన్న హీరోతో కలిసి కనిపించడం, అందులోనూ దసరాలో తనకు మంచి గుర్తింపు తెచ్చిన శ్రీకాంత్ ఓదెల సినిమాతో అనుబంధం ఏర్పడటం ఆసక్తికరంగా మారింది. ఇక ప్యారడైజ్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. నాని ఊరమాస్ లుక్, శ్రీకాంత్ టేకింగ్, అనిరుధ్ మ్యూజిక్ హైప్ పెంచుతున్నాయి. ముఖ్యంగా ఏష నాగుల కట్టమీద పాటకు వస్తున్న రెస్పాన్స్ ఎక్స్ ట్రా బజ్ తీసుకొస్తోంది. ఏదేమైనా నేను లోకల్ లో జంటగా హిట్.. దసరాలో జంటగా బ్లాక్ బస్టర్.. ఇప్పుడు ప్యారడైజ్ లో స్పెషల్ సాంగ్ తో జతకట్టిన నాని–కీర్తి. ఈసారి కూడా ఆ కాంబో సక్సెస్ సెంటిమెంట్ ను కొనసాగిస్తుందా? కీర్తికి వెన్నెల తర్వాత మరోసారి కలిసొస్తుందా? తెలియాలంటే ది ప్యారడైజ్ ప్రేక్షకుల ముందుకు వచ్చే వరకు వేచి చూడాల్సిందే.



కాల్విన్ క్లైన్ లగ్జరీ గోల్డ్ వాచ్‌తో స్వచ్ఛమైన తెలుపు రంగు దుస్తుల్లో మెరిసిపోతున్న దిశా పటాని



GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## India Says US Trade Deal Hinges on Preferential Tariff Rate



India will finalize a trade deal with the US once Washington offers tariff terms that give exporters an advantage over competitors, Commerce Minister Piyush Goyal said, signaling a key sticking point in protracted negotiations between the two countries. "As soon as the US is able to give us the preferential rate in comparison to our competition, we will finalize the bilateral trade agreement and announce the final details," Goyal said at a national workshop on leveraging free-trade agreements on Thursday. He added that India was looking at the tariff treatment available to competitors including Vietnam and Bangladesh and wanted rates that were either better or reduced to zero.

"We have to see the rate that Vietnam pays in another country, what Bangladesh goods are charged," Goyal added. "Our rates will be better." The comments come as India seeks to balance ties with longstanding partners including Russia and Iran while maintaining relations with US President Donald Trump. India and the US first announced a trade deal framework in February, but negotiations have since dragged on as the two sides struggle to bridge differences over tariffs and market access. Goyal is due to travel to the US later this month for a Group of 20 trade ministers' meeting and is expected to hold talks with US Trade Representative Jamieson Greer, according to media reports.

## AP CM Naidu, Governor, Deputy CM Extend Teachers' Day Greetings




As Preferred Source Amaravati: Andhra Pradesh Chief Minister N Chandrababu Naidu, Governor S Abdul Nazeer and Deputy Chief Minister Pawan Kalyan extended Teachers' Day greetings to teachers across the state on Friday. Naidu's greetings Chief Minister Chandrababu Naidu extended his greetings to teachers who play an important role in shaping students' lives and instilling discipline. Sharing a message on X, Naidu said future generations should take the life and teachings of Dr Sarvepalli Radhakrishnan as an example. He noted that the birth anniversary of the eminent teacher and former President is celebrated as Teachers' Day every year on September 5.

He said September 5 is observed every year to commemorate the birth anniversary of Bharat Ratna Dr Sarvepalli Radhakrishnan, who served as India's first Vice-President and second President. The Governor described Dr Radhakrishnan as an exemplary academician, scholar, philosopher, author and statesman who upheld high ethical values. He also highlighted the important role of teachers, describing them as the backbone of society.

Sharing a message on X, Pawan Kalyan said teachers do more than impart knowledge, as they awaken curiosity, shape character, build confidence and inspire future generations. "A teacher does not simply impart knowledge. A teacher awakens curiosity, shapes character, gives confidence to dream and inspires a generation to become its best self," he said.

## CM Yogi to Visit Varanasi Today, Conduct Aerial Survey of Flood-Hit Areas



Varanasi: Uttar Pradesh Chief Minister Yogi Adityanath is scheduled to visit Varanasi on Saturday to take stock of the flood situation in the city and review relief measures for affected people. According to reports, the Chief Minister will arrive in Varanasi around 5:00 PM. Before reaching the city, he will conduct an aerial survey of the flood-affected areas to assess the ground situation. CM Yogi will travel to Varanasi from Azamgarh and hold a meeting with officials and public representatives at the Police Lines 'Safe House'. The meeting, which is expected to last around 20 minutes, will focus on the flood situation and relief efforts. Following the review meeting, the Chief Minister will visit the flood relief camp at a college, where he will distribute relief materials among the affected people. Later, the CM will offer prayers at the Kaal Bhairav and Vishwanath temples before departing for Lucknow at around 7:30 PM. Amid the ongoing flood situation, there is some relief for residents as the water level of the Ganga River in Varanasi has started receding.

Several areas of Moradabad's Mundha Pande region have been inundated following a rise in the water level of the Kosi River, submerging roads and disrupting normal movement. Residents are commuting on boats provided by the administration. Earlier on Thursday, CM assured flood-affected families in Farrukhabad that his government is committed to finding a permanent solution to the recurring flood problem. Addressing a gathering in Farrukhabad, CM Yogi said the government was taking steps to protect both people and livestock in flood-affected villages and directed the administration to ensure fodder, vaccinations and medicines for cattle. "We are making every effort to ensure that in areas where floodwaters have entered villages, livestock is not harmed. Complete arrangements are being made on a war footing across every area to provide fodder, vaccinations, and essential medicines for cattle," he said.

Meanwhile, due to the rise in the Ganga's water level, the Varuna River had also witnessed a surge, affecting several low-lying areas of Varanasi. On Friday, Varanasi Municipal Commissioner Himanshu Nagpal inspected flood-affected areas of Salarpur ward by boat and reviewed relief and sanitation arrangements. During the inspection, he visited Rasulgarh, Salarpur, Konia, Saraiyan, Pulkohana and Khalispur areas and directed officials to intensify relief work. Instructions were issued for immediate cleaning of garbage along the Varuna River banks to prevent waste from entering the water. The civic authorities also ordered regular fogging, insecticide and anti-larvae spraying in affected areas to prevent mosquito breeding and disease outbreaks. Chlorine tablets were distributed among residents to prevent illnesses caused by contaminated water, along with instructions on their proper use. Relief camps in Salarpur were directed to ensure adequate lighting, sanitation facilities, toilets and regular cleaning for the convenience of displaced residents. Varanasi Mayor Ashok Kumar Tiwari also conducted a survey of flood-affected coastal areas by motorboat on Friday, while District Magistrate Satyendra Kumar inspected relief camps across the city and reviewed arrangements for affected families. The District Magistrate interacted with residents at relief camps and instructed officials to ensure timely food supply, medical facilities and essential amenities. Special attention was directed towards children, elderly people and pregnant women. Medical teams at relief camps were instructed to remain available round the clock, while officials were asked to maintain cleanliness and ensure proper arrangements for food preparation. The district administration said its priority remains ensuring the safety, health, food and basic needs of flood-affected families, with all concerned departments directed to remain active in relief operations.

## Meet The Confirmed Contestants Of Bigg Boss Telugu Season 10




Akkineni Nagarjuna is set to return as the host of Bigg Boss Telugu for its landmark 10th season. The new season is scheduled to premiere in September 2026 on JioStar and Colors Telugu. Ahead of the premiere, the confirmed contestants list for Bigg Boss Telugu Season 10 has been revealed. Anchor Varsha, Debjani (Eneno Janmala Bandham), Jabardasth Naresh, Jabardasth Auto Ram Prasad, Mukesh Gowda (Guppedantha Manasu), and Athidi Eshwaran (Prema Desam) are the confirmed contestants for this season. All of these celebrities are set to enter the house on the premiere date.

## Alia Bhatt and Shahid Kapoor Have No Connection to Dragon



Rumours about Bollywood actors Alia Bhatt and Shahid Kapoor being part of NTR and Prashanth Neel's much-awaited Dragon have been dismissed by a source close to the production. "There is no truth in these rumours. We haven't signed either of them," says a source close to Mythri Movie Makers, the production house backing the film. Dragon stars Jr NTR in the lead, with Prashanth Neel at the helm. Kannada actress Rukmini Vasanth is paired opposite NTR. The film is being mounted on a large scale, with the makers reportedly planning a substantial production budget.

"Shooting is expected to commence soon, but no date has been fixed yet," the source adds. Meanwhile, NTR's recent shoulder surgery has resulted in changes to the film's shooting schedule. The actor is expected to take around two to three months to return to his normal routine, but the production is not expected to come to a complete halt during his recovery. With NTR temporarily away from the sets, Prashanth Neel is expected to use the period to focus on the pre-production and other groundwork for Salaar 2: Shouryaanga Parvam, his next collaboration with Prabhas. However, the source maintains that Dragon remains Neel's immediate priority and that the film is expected to be completed first. "NTR's film is expected to be completed by February next year, after which Prashanth Neel will move on to Salaar 2. Dragon is being made on a budget of around Rs 400 crore and is one of the most eagerly awaited films," the source says.

## Hyderabad's Vishesh Wins 'Special' Title at City Course




Hyderabad: Local favourite Vishesh Sharma held his nerve through a dramatic final round to secure his maiden professional title at the Rs 1 crore Golconda Masters at Hyderabad Golf Association. The 19-year-old closed with a one-under 69 to finish at 21-under 259, one stroke ahead of Amar-deep Malik in the tournament's 12th edition. Vishesh (60-66-64-69), playing his second season on the DP World PGTI, collected `15 lakh. The victory lifted him from 25th to 14th on the 2026 Order of Merit, taking his season earnings to `30,93,550, and secured his place in the DP World India Championship. Malik (61-65-68-66) mounted a strong challenge with a closing four-under 66 but finished runner-up at 20-under 260. Chandigarh's Akshay Sharma (69-69-63-60) and Delhi's Honey Baisoya (64-64-68-65) finished joint third at 19-under 261. Vishesh began the day with a four-shot advantage, but his route to victory was far from straightforward.

## India's First 'Sentient' Corporate Campus to Come in Pune

Mumbai:India's first sentient corporate campus will be set up at Bajaj FinservCampus at Koregaon Park Annexe, Pune. Chief Minister Devendra Fadnavis on Friday laid the foundation stone for the project. Speaking at the ceremony, CM Fadnavis said that the Bajaj Finserv Campus will not only be the largest but also the most intelligent and sustainable ecosystem in the country. Built with AI and IOT at its core, the Bajaj FinservCampus building will sense its environment and occupants' needs and proactively adapt in real time. According to company sources, the AI and IoT systems will enable the Campus to respond to changing weather, occupancy and environmental conditions. Sensors and analytics will help optimise energy and water consumption, crowd density and movement. Predictive maintenance systems using IoT sensors will monitor critical infrastructure, while automation and robotics will support Campus operations. The Campus' eco-efficient design will maximise natural breeze and daylight while reducing cooling requirements. The Campus will operate on renewable energy and target 80% water recycling, rainwater harvesting and zero waste. It's biophilic design will bring nature into the workplace through extensive green zones, including rare Ayurvedic gardens, Miyawaki and replanted native forests. Native species from Maharashtra will be used to support biodiversity.

The Campus will be supported by floor and cluster-level monitoring of air quality and temperature. An integrated employee app will provide access to campus facilities, including navigation, parking and bookings. The Campus will also have an integrated medical centre offering telemedicine and emergency response services, along with dedicated wellness support. Sanjiv Bajaj, Chairman & Managing Director, Bajaj Finserv, said, "Built to global LEED and IGBC standards, the Campus will combine eco-efficient and biophilic designs with AI-driven systems and operate entirely on renewable energy. The Campus will be a testament to a tech-ready future and to India's growing financial and technological strength."



## ధన త్రయోదశికి ముందు సూర్య, కుజుడి కలయిక.. ఈ 4 రాశులకు లక్ష్మీ, కుభేరుల ప్రత్యేక ఆశీస్సులు..!




జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, ధంతేరాస్ పండుగకు ఒకరోజు ముందు అక్టోబర్ 17న సూర్యుడు, కుజుడి అరుదైన కలయిక జరగనుంది. ఈ సమయంలో కొన్ని రాశుల వారికి విశేష ప్రయోజనాలు కలగనున్నాయి. ఈ జాబితాలో మీ రాశి ఉందేమో చూడండి... జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, ధన త్రయోదశి అక్టోబర్ 18న ఒకరోజు ముందు అంటే అక్టోబర్ 17వ తేదీ గ్రహాల రాజు సూర్యుడు కన్య రాశి నుంచి తులా రాశిలో ప్రవేశించనున్నాడు. ఇదే రాశిలో ఇప్పటికే కుజుడు నివాసం ఉండనున్నాడు. సూర్యుడిని ధైర్యం, విశ్వాసం, రాజకీయాలు, నాయకత్వానికి ప్రతీకగా పరిగణిస్తారు. మరోవైపు కుజుడిని శౌర్యానికి, కోపానికి సంకేతంగా భావిస్తారు. నవ గ్రహాలలో అత్యంత శక్తివంతమైనవిగా పరిగణించే ఈ రెండు గ్రహాల సంయోగం జరగనుంది. ఈ అరుదైన సంయోగం వేళ కొన్ని రాశుల వారికి లక్ష్మీదేవి, కుభేరుని ప్రత్యేక ఆశీస్సులు లభించనున్నాయి. ఈ సందర్భంగా సూర్య మంగళ యుతి కారణంగా ఏ రాశుల వారికి శుభ ఫలితాలు రానున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం...

సింహ రాశి వారికి ధన త్రయోదశికి ముందు ఏర్పడే సూర్య మంగళ యుతి కారణంగా సింహ రాశి వారికి శుభ ఫలితాలు రానున్నాయి. ఈ సమయంలో లక్ష్మీ, కుభేరుని ప్రత్యేక ఆశీస్సులు లభించనున్నాయి. వ్యాపారులకు ఆకస్మిక ధన లాభం కలిగే అవకాశం ఉంది. పెండింగులో ఉన్న మీ పనులన్నీ పూర్తవుతాయి. ఉద్యోగులు ఈ కాలంలో అనేక ప్రయోజనాలు పొందుతారు. మీరు శత్రువులపై ఆధిపత్యం చెలాయిస్తారు. మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది.

కన్య రాశి వారికి సూర్యుడు, కుజుడి గొప్ప కలయిక వల్ల అత్యంత శుభ ఫలితాలు రానున్నాయి. ఈ సమయంలో మీ ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఈ కాలంలో మీరు ఊహించని లాభాలు పొందుతారు. నిరుద్యోగులకు కొత్త అవకాశాలు లభిస్తాయి. సమాజంలో మీ గౌరవం పెరుగుతుంది. మీరు చేసే పనులన్నింట్లో మంచి విజయాలు సాధించే అవకాశం ఉంది. మీరు భౌతిక సుఖాలను పొందుతారు. మీ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

తులా రాశి వారికి సూర్యుడు, కుజుడి కలయికతో కుటుంబ జీవితంలో ఆనందంగా ఉంటుంది. మీరు కొన్ని శుభవార్తలను వింటారు. ఆర్థిక పరంగా అనేక ప్రయోజనాలు కలగనున్నాయి. అప్పుల బాధ నుంచి విముక్తి లభిస్తుంది. మీరు పూర్వీకుల ఆస్తి నుంచి మంచి ప్రయోజనాలు పొందుతారు. మీ కుటుంబ జీవితంలో సంతోషంగా ఉంటుంది. వ్యాపారులు అనేక లాభాలు పొందుతారు. ఉద్యోగ్నుల ప్రమోషన్ గురించి శుభవార్తలు వింటారు.

శని దేవుడు అధిపతిగా ఉండే కుంభ రాశి వారికి సూర్యుడు, కుజుడి కలయిక వల్ల అనేక ప్రయోజనాలు కలగనున్నాయి. మీ ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఉద్యోగులు కార్యాలయంలో ప్రమోషన్ గురించి శుభవార్తలు వింటారు. వ్యాపారులు మంచి లాభాలను సంపాదిస్తారు. అవివాహితులకు మంచి వివాహ సంబంధం వచ్చే అవకాశం ఉంది. మీ తల్లిదండ్రుల మద్దతుతో, మీరు ఒక ముఖ్యమైన పనిని పూర్తి చేయొచ్చు. మీ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. మీ ఖర్చులు అదుపులో ఉంటాయి.

## కరెంట్ స్విచ్ బోర్డ్స్‌పై నల్లని, జిడ్డు మరకలు పేరుకుపోయాయా, ఇలా క్లీన్ చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి

చూస్తుండగానే దీపావళి వచ్చేసింది. ఈ టైమ్‌లో ప్రతీ ఒక్కరూ ఇంటిని చక్కగా నీట్‌గా క్లీన్ చేసుకోవాలనుకుంటారు. అనుకున్నట్లుగానే ఈ పాటికే క్లీనింగ్ మొదలుపెట్టేసి ఉంటారు. బూజు దులపడం, షెల్ఫ్‌లు దులపడం, ఊడవడం, కడగడం ఇవి ఎప్పుడూ చేసే పనులే. అయితే, కొన్నింటిని మాత్రం నిర్లక్ష్యం చేస్తారు. అవే స్విచ్‌బోర్డ్స్. ఇల్లు డీప్ క్లీనింగ్ అనగానే కిటికీలు, సందులు ప్రతీ ఒక్కటి క్లీన్ చేస్తారు. కానీ, కరెంట్ స్విచ్ బోర్డ్స్‌ని మాత్రం చాలా మంది వదిలేస్తారు. దీంతో బోర్డ్స్‌పై మరకలు, జిడ్డు పేరుకుపోతుంది. ఈ మరకల్ని ఎలా క్లీన్ చేయాలో తెలుసుకోండి. దీపావళి అంటేనే సెలబ్రేషన్ ఆఫ్ లైట్స్. మరి ఆ లైట్స్‌ని వెలిగించాలంటే స్విచ్ ఆన్ చేయాల్సిందే. దీనికోసం స్విచ్ బోర్డ్‌పై చేతులు పెడుతుంటాం. కానీ, మనం వాటిని ఎప్పుడూ క్లీన్ చేయం. దీంతో మరకలు ఏర్పడతాయి. వీటిని చూసినప్పుడు ఇల్లంతా క్లీన్‌గా ఉన్నప్పటికీ స్విచ్ బోర్డ్ మాత్రం తెల్లని బోర్డ్‌పై నల్లని మరలకు జిడ్డు పట్టి, నల్లగా మారి చూడ్డానికే చాలా ఇబ్బందిగా ఉంటుంది. దీనిని మనం క్లాత్‌తో క్లీన్ చేసినా త్వరగా వదలవు. గట్టిగా రుద్దుదామంటే బోర్డ్, స్విచెస్ పాడవుతాయేమోనని భయం. కాబట్టి, ఏమాత్రం ఇబ్బంది కలగకుండా స్విచ్ బోర్డ్‌పై మరకల్ని ఎలా వదిలించడానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి. వీటిని ఫాలో అయితే ఎక్కువగా రాయడం, తుడవడం వంటి పనులు లేకుండానే స్విచ్ బోర్డ్‌పై మరకలు వదులుతాయి. పైగా దీనికోసం బయటి నుంచి ఎలాంటి క్లీనింగ్ ఏజెంట్స్ కొనాల్సిన అవసరం కూడా లేదు. ఇంట్లోని కొన్ని పదార్థాలతోనే స్విచ్ బోర్డ్‌ని క్లీన్ చేయొచ్చు. మరి పదార్థాలు ఏంటి వాటితో ఎలా క్లీన్ చేయాలో తెలుసుకోండి. టూత్‌పేస్ట్ కేవలం మన దంతాలను మాత్రమే కాదు. ఇంట్లో కొన్ని వస్తువుల్ని కూడా క్లీన్ చేయడానికి చక్కగా పనిచేస్తుంది. ఎందుకంటే ఈ పేస్టులో క్లీనింగ్ ఏజెంట్ ఉంటుంది. దీనిని వాడి స్విచ్ బోర్డ్‌పై మరకల్ని , దుమ్ము, ధూళిని, పసుపు పచ్చ జిడ్డు మరకల్ని వదిలించొచ్చు. దీనికోసం కొద్దిగా టూత్‌పేస్ట్‌ని మనం వాడి పాడేసే టూత్ బ్రష్‌పై పెట్టండి. దీంతో మెల్లిగా స్విచ్ బోర్డ్‌ని స్క్రబ్ చేయండి. కార్నర్స్, మరకలు ఎక్కడ ఎక్కువగా ఉన్నాయో అక్కడ కొద్దిగా రుద్దండి. ఎక్కువగా తడి ఉండొద్దు పల్గ్స్ ఉన్న చోట అసలే రుద్దొద్దు. చుట్టూ పక్కల మరకలు ఉన్న చోట మాత్రమే రాయండి. కాసేపు అలానే ఉంచండి. తర్వాత తడి గుడ్డతో మరకలపై రాసి తుడవండి. దీంతో కొన్ని నిమిషాల్లోనే మరకలు వదిలి స్విచ్ బోర్డ్స్ కొత్తవాటిలా మారతాయి. ఇది చాలా బాగా పనిచేసే టిప్ అని చెప్పొచ్చు. నిమ్మరసం, ఉప్పు రెండింటి కలయిక గాఢమైన మరకల్ని, దుమ్ము, ధూళిని దరం చేయడంలో హెల్ప్ చేస్తుంది. నిమ్మలోని అసిడిక్ గుణాలు జిడ్డుని తగ్గించగా, ఉప్పు మరకల్ని చక్కగా వదిలిస్తుంది. వీటికోసం ఏం చేయాలంటే ఓ నిమ్మకాయని కట్ చేయండి. దానిపై కొద్దిగా ఉప్పు చల్లండి. ఆ నిమ్మ చెక్కతో మరకలపై రుద్దండి. ఈ రెండింటి కాంబినేషన్, దుమ్ము, ధూళి, మరకల్ని ఎలాంటి గీతలు పడకుండానే దూరం చేస్తుంది. అయితే, ఈ టిప్స్ ఫాలో అయ్యే ముందుగా కచ్చితంగా పవర్ ఆఫ్ చేయడం మర్చిపోవద్దు. దీని వల్ల కరెంట్ షాక్ వంటి ప్రమాదాల నుంచి తప్పించుకున్నవారవుతారు. కొన్ని మరకల్ని మనం ఎంత క్లీన్ చేసినా దూరం చేయాలంటే అలాంటి టఫ్ మరకల్ని దూరం చేయడానికి నెయిల్ పాలిష్ రిమూవర్‌తో దూరం చేయొచ్చు. కొద్దిగా కాటన్ బాల్ తీసుకుని దానిపై నెయిల్ పాలిష్ రిమూవర్ వేయండి. దీనిని మరకలు, జిడ్డు ఉన్న చోట రాయండి. తర్వాత ఓ సారి రుద్దండి. కాసేపటి తర్వాత మరోసారి తడిగుడ్డతో క్లీన్ చేయండి. దీంతో చాలా వరకూ మరకల వదలుతుంది. మరక వదిలితే సరే, లేదంటే మరక వదిలేవరకూ ఒకటికి రెండు సార్లు చేయండి.

## జుట్టు ఒత్తుగా పెరిగేలా చేసే మునగాకు చిట్కా, ఎలా వాడాలో తెలుసా



మునగాకులో ఎన్నో పోషకాలున్నాయి. సరైన విధంగా వాడితే ఈ న్యూట్రియెంట్స్ శరీరానికి అందుతాయి. అయితే..కేవలం ఇమ్యూనిటీని పెంచడం అనే కాకుండా కురుల ఆరోగ్యానికి కూడా ఇది ఎంతో మంచి చేస్తుంది. కుదుళ్ల నుంచి కురులను బలంగా ఉంచుతుంది. జుట్టు రాలిపోవడం నుంచి చివర్లు చిట్లిపోవడం వరకూ అన్ని రకాల సమస్యల్ని తగ్గిస్తుంది మునగాకు. అదే సమయంలో చుండ్రు నుంచి కూడా రిలీఫ్ ఇస్తుంది. మరి ఇన్ని ఉపయోగాలుండాలంటే మునగాకును ఎలా వాడాలో తెలుసుకోండి. ఇప్పుడున్న లైఫ్ స్టైల్ లో జుట్టు రాలిపోకుండా కాపాడుకోవడం అంత సింపుల్ కాదు. ఇందు కోసం చాలా ప్రయత్నాలు చేయాల్సి వస్తుంది. చాలా మంది ఎన్నో కండీషనర్స్, సీరమ్స్, షాంపూలు వాడుతుంటారు. హెయిర్ కేర్ ప్రొడక్ట్స్ ఎక్కువగానే వినియోగిస్తుంటారు. ఇవన్నీ తాత్కాలికంగా హెయిర్ ఫాల్ ని ఆపగలిగినా ఎంతో కొంత సైడ్ ఎఫెక్ట్స్ అయితే చూపిస్తాయి.

కొన్ని సార్లు ఈ ప్రొడక్ట్స్ వల్లే త్వరగా హెయిర్ ఫాల్ అయ్యే అవకాశమూ ఉంటుంది. ఇలాంటి సమస్య లేకుండా ఉండాలంటే జుట్టు ఒత్తుగా పెరిగేందుకు సహజమైన పద్ధతులనే ఫాలో అవ్వాల్సి ఉంటుంది. ఇప్పుడు అలాంటి ఓ చిట్కా గురించే మాట్లాడుకోబోతున్నాం. మామూలుగా అయితే మునగాకుని పోషకాల గని అంటారు. అందులో అన్ని రకాల న్యూట్రియెంట్స్ ఉంటాయి. సరైన విధంగా వాడడం తెలిస్తే చాలు. ఆ పోషకాలన్నీ శరీరానికి అందుతాయి. అయితే..కురుల ఆరోగ్యానికి, జుట్టు ఒత్తుగా పెరగడానికి కూడా మునగాకు ఎంతో తోడ్పడుతుంది. అదెలాగో చూద్దాం. మునగాకుతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఇందులో ముఖ్యంగా ఇమ్యూనిటీని పెంచగలిగే గుణాలున్నాయి. ఆయుర్వేదంలో ఈ ఆకులకు చాలా ప్రాధాన్యం ఉంది. ఎన్నో శతాబ్దాలుగా మునగాకుని ఆయుర్వేద మందుల్లో వాడుతున్నారు. శరీరంలో ఉన్న ఇన్ ఫ్లమేషన్ ని తగ్గించి ఇమ్యూనిటీని పెంచడంలో మునగాకు ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. మామూలుగా అయితే ఇది కేవలం రోగనిరోధక శక్తిని పెంచుతుందని అనుకుంటారు. కానీ ఇందులో ఉన్న పోషకాలు జుట్టు ఒత్తుగా పెరిగేందుకు కూడా తోడ్పడుతుంది. ప్రధానంగా స్కాల్ప్ హెల్త్ ని కాపాడుతుంది. జుట్టు రాలిపోవడం, చిట్లిపోవడం లాంటి సమస్యలను దూరం చేస్తుంది మునగాకు. జుట్టు పెరుగుదల కోసం ఇప్పటికే ఎన్నో ప్రయత్నాలు చేసిన వాళ్లు ఇప్పుడు చెప్పిన విధంగా మనుగాకును వాడితే మంచి ఫలితాలు చూడవచ్చు. ఈ ఆకులో విటమిన్ ఎ, బి, సి, ఇ ఉంటాయి. వీటితో పాటు ఐరన్, జింక్, అమినో యాసిడ్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. కురుల కుదుళ్లను బలంగా ఉంచడంలో ఇవి తోడ్పడతాయి.

మునగాకులో విటమిన్ ఎ తో పాటు జింక్ ఉంటుంది. ఈ రెండు స్కాల్ప్ ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడతాయి. మునగాకుతో తయారు చేసే హెయిర్ మాస్క్ ద్వారా స్కాల్ప్ కి సరైన విధంగా రక్త సరఫరా అందుతుంది. అంతే కాదు. చుండ్రును తగ్గించడంతో పాటు హెయిర్ ఫాలికల్స్ ని బలంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మరి ఈ ప్రయోజనాలు కలగాలంటే మునగాకును ఎలా వాడాలో వివరంగా తెలుసుకుందాం.

ముందుగా మునగాకును పొడిగా చేసుకోవాలి. సుమారుగా రెండు టేబుల్ స్పూన్స్ మేర మునగాకు పొడిలో, మూడు టేబుల్ స్పూన్స్ వరకూ యోగర్ట్ కలపాలి. ఈ రెండింటినీ బాగా మిక్స్ చేయాలి. ఆ తరవాత అందులో ఓ టేబుల్ స్పూన్ కొబ్బరి నూనె కలపాలి. అందుబాటులో ఉంటే ఆలివ్ ఆయిల్ వాడడం ఇంకా మంచిది. జుట్టుకు సరైన విధంగా పట్టేలా ఈ మిశ్రమాన్ని అప్లై చేయాలి. కనీసం అరగంట పాటు అలాగే ఉంచాలి. ఆ తరవాత షాంపూతో శుభ్రం చేసుకోవాలి.

మునగాకులో ఇందాక చెప్పిన పోషకాలన్నీ ఉంటాయి. అయితే వీటితో పాటు యాంటీ మైక్రోబయల్, యాంటీ ఫంగల్ గుణాలు కూడా అధికంగా ఉంటాయి. ఇవి స్కాల్ప్ పైన వచ్చే ఇన్ఫెక్షన్స్ ని తగ్గిస్తాయి. ఇదే సమయంలో స్కాల్ప్ ని చాలా శుభ్రంగా ఉంచుతాయి. ఫాలికల్స్ కి సరైన విధంగా పోషకాలను అందిస్తాయి. మరో రకంగా కూడా మునగను జుట్టు పెంచేందుకు వాడవచ్చు. ఎలాగంటే..మునగ నూనె కూడా అందుబాటులో ఉంటుంది. గింజల నుంచి ఈ నూనె తయారు చేస్తారు. ఈ నూనెలో ఒమెగా 9 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. అంతే కాదు. ఇందులో బెహెనిక్ యాసిడ్ కూడా ఉంటుంది. వీటిని జుట్టు చాలా త్వరగా గ్రహిస్తుంది. ముందుగా ఓ టేబుల్ స్పూన్ లేదా రెండు టేబుల్ స్పూన్స్ మేర మునగ నూనె తీసుకోవాలి. కాస్తంత వేడి చేయాలి. ఇది గోరు వెచ్చగా ఉంటే సరిపోతుంది. ఈ ఆయిల్ ని స్కాల్ప్ కి బాగా పట్టించాలి. రాత్రంతా అలాగే ఉంచినా పరవాలేదు. లేదంటే రెండు గంటల పాటు ఉంచి ఆ తరవాత శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.

ఈ నూనె అప్లై చేసినప్పుడు కేవలం రాయడం అని కాకుండా సరైన విధంగా మసాజ్ చేయాలి. దీని వల్ల వెంట్రుకలకు రక్త సరఫరా మెరుగ్గా అవుతుంది. పైగా ఇందులో తేమ గుణం ఎక్కువగా ఉంటుంది. బాగా పొడిగా ఉండే వెంట్రుకలకు ఇది తేమ అందిస్తుంది. ఫలితంగా వెంట్రుకలు చిట్లిపోవడం, రాలిపోవడం లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి. అయితే టీ రూపంలో కూడా మునగాకును తీసుకోవచ్చని చెబుతున్నారు ఎక్స్ పర్ట్స్. ఎన్నో విటమిన్స్ ఉన్న ఈ ఆకుల వల్ల జుట్టు ఒత్తుగా పెరగడంతో పాటు మెరుపు వస్తుంది. ముఖ్యంగా హెయిర్ ఫాల్ తగ్గించడంలో ఇది సాయపడుతుంది. ఎలా వాడాలంటే..ముందుగా కొన్ని నీళ్లలో మునగాకులు వేసి బాగా మరిగించాలి. లేదా మునగాకు పొడిని వేసి మరిగించినా సరిపోతుంది. ఇలా మరిగిన నీటిని కాసేపటి వరకూ పక్కన పెట్టాలి. చల్లారే వరకూ అలాగే ఉంచాలి. సాధారణంగా మీరు రోజూ వాడే షాంపూ తలకు అప్లై చేసిన తరవాత మునగాకు నీటిని తలపై పోసుకోవాలి. కాసేపటి వరకూ అలాగే ఉంచాలి. మునగాకుతో తయారు చేసిన షాంపూ జుట్టుకు టానిక్ లా పని చేస్తుంది. కుదుళ్ల నుంచి సరైన విధంగా జుట్టు పెరిగేలా చూస్తుంది. అన్ని రకాల పోషకాలను అందిస్తుంది. ముఖ్యంగా జుట్టు రాలిపోవడం, చివర్లు చిట్లిపోవడం లాంటి సమస్యలకు ఇది పరిష్కారం చూపిస్తుంది. జుట్టును మృదువుగా మార్చడంతో పాటు మెరుపుని అందిస్తుంది. ఉదయమే గోరువెచ్చని నీటిలో నిమ్మరసంతో పాటు మునగాకు పొడి వేసుకుని తాగితే చాలా మంచిది. అయితే..ఇప్పుడు మార్కెట్లో మొరింగా క్యాప్సుల్స్ కూడా అందుబాటులో ఉంటున్నాయి. సప్లిమెంట్స్ రూపంలో వీటిని తీసుకోవచ్చు. కాకపోతే ముందుగా వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

## పాలకూర ఇంట్లో ఎలా పెంచుకోవాలో తెలుసా, కొన్ని సింపుల్ చిట్కాలు ట్రై చేయండి



ప్రతిసారీ మార్కెట్ లో పాలకూర కొనే బదులు సులువుగా ఇంట్లోనే పెంచుకునే చిట్కాలు కొన్ని ఉన్నాయి. ఎలాంటి శ్రమ లేకుండా చాలా సింపుల గా పెంచుకోవచ్చు. కాకపోతే కుండీ ఎంపిక నుంచి ఎలాంటి ఎరువు వాడుతున్నారు అనే దాని వరకూ అన్ని విషయాలలోనూ ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు అనేది చాలా ముఖ్యం. అలా అయితేనే మొక్క సరైన విధంగా ఎదుగుతుంది. ఆకులు అన్ని విధాలుగా ఉపయోగపడతాయి. ఆకు కూరలతో ఎంతో ఆరోగ్యం అందుతుంది. వీటిలో ఉండే పోషకాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే రోజూ తప్పనిసరిగా ఆకు కూరలు తినాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే వీటిలో ముఖ్యంగా పాలకూరలో ఎన్నో న్యూట్రియెంట్స్ ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఈ ఆకు కూరలను రెగ్యులర్ గా మార్కెట్లో కొనక తప్పదు. అలా కాకుండా ఇంట్లోనే పెంచుకుంటే ఎలా ఉంటుంది.

నిజమే. పాలకూరను ఇంట్లో పెంచుకోవచ్చు. కాకపోతే కాస్తంత ఓపిక ఉండాలి. ఇలా ఇంట్లో పెంచుకుంటే ఎలాంటి రసాయనాలు వేయని స్వచ్ఛమైన పాలకూరను తినవచ్చు. చిన్న ప్లేస్ లో కూడా ఇది చాలా సులువుగా పెరుగుతుంది. ఇదే దీనికి ఉన్న అతి పెద్ద అడ్వాంటేజ్. సరైన విధంగా మట్టి వేసి, గాలి, వెలుతురు తగిలే చోట ఉంచితే చాలా సులువుగా పాలకూర ఎద్నుతుంది. మరి ఇంట్లో ఎలా పెంచుకోవాలి. ఇందుకోసం ఏమేం అవసరం అవుతాయి అనేది వివరంగా తెలుసుకుందాం.

పాలకూర సరైన విధంగా పెరగాలంటే ముందుగా కుండీ ఎంపిక నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి. అయితే ఆకు కూర సరిగ్గా ఎదిగేందుకు కనీసం 6 నుంచి 8 ఇంచుల లోతు ఉన్న కుండీ అవసరం అవుతుంది. అంతే కాదు. దీనికి అడుదు భాగంలో సరైన విధంగా డ్రైనేజ్ హోల్స్ కూడా ఉండి తీరాలి. ఇలా లోతుగా ఉండడం వల్ల వేర్లు బాగా ఎదిగేందుకు వీలుంటుంది. అంతే కాదు. డ్రైనేజ్ హోల్స్ ఉండడం వల్ల ఎక్కువ నీరు అలాగే మట్టిలో ఉండిపోకుండా, వేర్లు పాడవకుండా ఉంటాయి. ప్లాస్టిక్ పాట్స్ లో పాలకూర చాలా సులువుగా పెంచుకోవచ్చు. అందుకే ముందుగా వీటిని ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఒట్టి మట్టి ఉంటే పాలకూర ఎదగడానికి చాలా సమయం పడుతుంది. కొన్ని సార్లు సరిగ్గా ఎదగకపోవచ్చు. అలా కాకుండా మంచి పోషకాలు మట్టిలో కలపాల్సి ఉంటుంది. ఆర్గానిక్ కంపోస్ట్ ఎరువు వాడడం వల్ల ఉపయోగం ఉంటుంది. అలా అని మరీ ఎక్కువ మొత్తంలో మట్టి వాడాల్సిన పని లేదు.

పాలకూరలో ఎన్నో రకాలుంటాయి. వాటి గురించి తెలుసుకుని ఏ రకం పెంచుకోవాలో ముందుగా ఎంచుకోవాలి. అయితే గార్డెనింగ్ ఎక్స్ పర్ట్స్ చెబుతున్న ప్రకారం చూస్తే.. స్పేస్ రకం పాలకూర చాలా త్వరగా ఎదుగుతుంది. ముఖ్యంగా గార్డెనింగ్ కి ఇది చాలా మంచిది. కంటెయినర్స్ లో పెంచుకోడానికి ఈ రకం పాలకూర చాలా అనుకూలంగా ఉంటుంది. ఏ వెరైటీ పెంచుతున్నారు అనే క్లారిటీ ఉంటే అందుకు తగ్గట్టుగా మట్టి, ఎరువు ఎంచుకోవడానికి వీలుంటుంది.
?

ఆ తరవాత పాలకూర విత్తనాలను తీసుకోవాలి. మట్టిని కనీసం రెండు ఇంచుల వరకూ తవ్వాలి. ఆ మట్టిలో విత్తనాలు వేయాలి. అయితే ఈ విత్తనాలపైన కాస్తంత మట్టి వేయాలి. ఆ తరవాత మట్టిలో కాస్తంత నీళ్లు పోయాలి. అయితే మరీ ఎక్కువగా కాకుండా కొన్ని మాత్రమే పోయాలి. ఇలా చేయడం వల్ల విత్తనాలు అటూ ఇటూ చెదరకుండా ఉంటాయి. అయితే తప్పనిసరిగా మట్టికి తేమ ఉండేలా చూసుకోవడం చాలా మంచిది. పాలకూరకు తప్పనిసరిగా సూర్యరశ్మి అవసరం అవుతుంది. కనీసం 6 గంటల పాటు సూర్యరశ్మి తగిలేందుకు వీలుగా కుండీని ఉంచడం మంచిది. అలా అయితేనే ఆకులు ఆరోగ్యకరంగా ఎదుగుతాయి. కాస్త ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న సమయంలో కొంత వరకూ నీడ ఉండేలా చూసుకోవడం బెటర్. ఇలా చేయడం వల్ల మొక్క సరైన విధంగా ఎదుగుతుంది. కుండీలను మరీ నీడలో కాకుండా కాస్తంత వెలుతురు వచ్చే చోట ఉంచాలి. మట్టిలో కాస్తంత నీరు ఉండేలా చూసుకోవాలి. అలా అని మరీ ఎక్కువగా పోయకూడదు. కేవలం మట్టిలో తేమ ఉంటే సరిపోతుంది. రోజూ ఓ సారి మట్టి పై నుంచి కాసిన్ని నీరు పోస్తే వేర్లు సరిగ్గా ఎదిగేందుకు వీలుంటుంది. వాతావరణం మరీ వేడిగా ఉన్న సమయంలో మాత్రం ఎప్పటికప్పుడు మట్టిని చెక్ చేస్తూ ఉండాలి. మరీ పొడిగా ఉంటే నీళ్లు పోయాలి.

విత్తనాలు మొలకెత్తడం మొదలవుతుంది. కనీసం రెండు నుంచి మూడు ఇంచుల మేర ఎత్తు పెరుగుతాయి. అయితే ఇవి కనీసం మూడు నుంచి నాలుగు ఇంచుల దూరంలో ఉండేలా చూసుకోవడం మంచిది. మరీ దగ్గర దగ్గరగా ఉంటే సరైన విధంగా పోషకాలు, సూర్యరశ్మి అందదు. దీని వల్ల ఆకులు సరిగ్గా ఎదగవు. పైగా ఇలా స్పేసింగ్ ఇవ్వడం వల్ల గాలి సరఫరా కూడా సరిగ్గా ఉంటుంది. ఫంగల్ ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. మొక్క చాలా బలంగా ఎదుగుతుంది. రెండు లేదా మూడు వారాలకు ఓ సారి వర్మి కంపోస్ట్, కంపోస్ట్ టీ లాంటివి వాడుతూ ఉండాలి. ఆ సమయంలో నీళ్లు పోయాలి. ఆర్గానిక్ ఎరువుల కారణంగా మట్టి ఆరోగ్యకరంగా తయారవుతుంది. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ కెమికల్ ఫర్టిలైజర్స్ వాడకపోవడమే మంచిది. దీని వల్ల పాలకూర రుచి మారడంతో పాటు మట్టి క్వాలిటీ కూడా దెబ్బ తింటుంది.

కొద్ది రోజులకు ఆకులు పెరగడం మొదలవుతుంది. ఎప్పుడైతే ఆకులు 4-6 ఇంచుల మేర పెరుగుతాయో అప్పుడు వాటిని కత్తిరించాలి. ఇలా తరచూ తొలగించడం వల్ల మొక్క ఎదుగుదల బాగుంటుంది. ఎప్పుడంటే అప్పుడు తీసుకుని వండుకునే విధంగా తయారవుతుంది. ఇక పురుగులు పట్టకుండా కాపాడుకోవడం చాలా కీలకం. ఎలాంటి ఇబ్బందులు రాకుండా వేప నూనె స్ప్రే చేయడం మంచిది. అయితే ఇది అవసరం అయితేనే వాడడం మంచిది. ఎప్పటికప్పుడు కుండీని కూడా క్లీన్ చేయడం మంచిది. అప్పుడే పాలకూర నాణ్యత బాగుంటుంది. కుండీని సరిగ్గా ఎంచుకోవడం నుంచి సరైన విధంగా ఎరువు వేయడం వరకూ అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటే త్వరగా పాలకూర ఎదుగుతుంది.

# కరప లో ఘనంగా టీచర్స్ డే ఉత్తమ ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే ఘన సత్కారం





కరప (జీఎస్ బి వార్త) : శనివారం కరప మండలం నుంచి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అయినవల్లి వీర వెంకట వర ప్రసాద్ మొండి, ఎంపిక అయిన సందర్భంగా శనివారం కరప చంద్రన్న హాల్ లో ఎమ్మెల్యే పంతం నానాజీ ఎం ఈ ఓ కొప్పుల బుల్లి కృష్ణ వేణి, కే సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అదేవిదంగా కరప మండలం నుంచి లిజిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా (హై స్కూల్ విభాగం వి వి రమణ మూర్తి స్కూల్ అసిస్టెంట్ గురజానాపల్లి సత్కరించారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన కరప మండల ఉత్తమ ఉపాధ్యాయులు కూరాడ పి.వి.వి.రమణ – ఎంపీపీ స్కూల్ ,వాకాడ ఎం.రామ తులసి – ఎంపీపీ స్కూల్ పేపకాయలపాలెం ఎంపీపీ స్కూల్ . సిహెచ్.నూకరాజు – పెద్దాపురప్పడు. కే . ధన దేవి – . మురుకోపోర పి ఎంపీపీ స్కూల్ కడలి శ్రీనివాస్, – ,కొంగోడు ఎంపీపీ స్కూల్ పి.శ్రీదేవి,నడకుదురు ఏ. లలిత – వీరావా , గురజానాపల్లి యు. రాజీవ్ కుమార్ , గురజానాపల్లి జి హెచ్ యన్ రవికుమార్, నడకుదురు ఎంపీపీ స్కూల్ . పి పుల్లారెడ్డి (ఎన్రోల్మెంట్ డ్రైవ్ కుగాను ఉత్తమ అవార్డు అందించారు.అరట్లకట్ట, నడకుదురు ఎంపీపీ స్కూల్ కె విజయలక్ష్మి అభినందించారు. ఈ సందర్బంగా హాలీమ్ చేయూత స్వచ్చంద సంస్థ నుండి ఒక బాలుడుకు 8వేల చెక్కు ను ఆరోగ్య సమస్య నివారణ కుఎమ్మెల్యే ద్వారా అందించారు.ఈ కార్యక్రమం లోఎంపీడీఓ జె శ్రీనివాస్, హెచ్ ఎం లు,జనసేన నాయకులు బండారు మురళి, సొసైటీ అధ్యక్షులు దూడల నారాయుడు, మెండు గోవిందు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ను శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు..



కాకినాడ, (జీఎస్ బి వార్త ) : ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ అందుకున్న జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ను శనివారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు ప్రత్యేకంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. సెప్టెంబర్ 1న విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ప్రతిష్టాత్మకమైన గోల్డ్ మెడల్ అవార్డును అందుకున్న సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి డా డి. తిప్పే నాయక్, కాకినాడ కమిషనర్ ఎస్వీవీ సత్యనారాయణ ఇతర అధికారులు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ను శాలువాతో ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంటలు ఎం.జగన్నాథం, శాస్త్రి, రాజు, దుర్గా ప్రసాద్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్‌లో ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహణ..

## -ఉత్సాహంగా పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది..

## - రక్తదాన శిబిరాన్ని సందర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్..




కాకినాడ, (జీఎస్ బి వార్త ) : జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం కాకినాడ కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేక రక్తదాన శిబిరం నిర్వహించారు. తలసేమియా వ్యాధిగ్రస్తులైన చిన్నారులకు అండగా నిలవాలనే ప్రధాన సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా రెవెన్యూ అధికారి డా. డి. తిప్పేనాయక్ పర్యవేక్షించారు. ఈ శిబిరంలో సీపీవో పి. త్రినాథ్, కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి. జితేంద్ర, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొత్తం 37 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. తలసేమియా బాధితులైన చిన్నారుల ప్రాణాలను కాపాడటానికి రక్తాన్ని అందించడమే ఈ శిబిర ప్రధాన ఉద్దేశమన్నారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్క రక్తదాతకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా మహిళలు కూడా రక్తదానానికి ముందుకు రావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని రెడ్ క్రాస్ కార్యదర్శిని కె.శివకుమార్ ను జేసీ కోరారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన రక్తదాతలకు డీఆర్వో డా. డి.తిప్పేనాయక్, రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి కే శివకుమార్ తో కలిసి సర్టిఫికెట్లు అందజేసి, అభినందించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో వెంకట లక్ష్మి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.జగన్నాధం, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. చలమయ్య, రెడ్ క్రాస్ సిబ్బంది, కలెక్టరేట్ ఇతర విభాగాల సిబ్బంది రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వలసపాకలలో రూ 2.11 కోట్లతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పంతం నానాజీ.!

కాకినాడ, (జీఎస్ బి వార్త )రూరల్ : కాకినాడ రూరల్ మండలం వలసపాకల గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ,కూడ నిధులు రూ. 2 కోట్ల 11 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను కూటమి నాయకులతో కలిసి ప్రారంభించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని గ్రామల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రూరల్ మాజీ ఎమ్మెల్యే,టీడీపీ ఇంచార్జ్ పిల్లి అనంతలక్ష్మి , శిరంగు శ్రీనివాస్ , నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు , పెంకే శ్రీనివాస్ బాబా, నులుకుర్తి వెంకటేశ్వర రావు,, రాంబాల వెంకటేశ్వర రావు, మంగ గంగయ్య , బోళ్ల కృష్ణ మోహన్ , జీని శ్రీనివాస్ , పండు నాయుడు , పెంకే వీరబాబు, ఈగల మహేష్ , తాతపూడి రామకృష్ణ,గంగాధ్రి , నాగ వరలక్ష్మి , పడమటి వీరబాబు , సలాది శ్రీనివాస్, కుండల లోవ రాజు గారు మరియు వలసపాకల గ్రామ కూటమి శ్రేణులు, వీర మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకినాడ రూరల్ రమణయ్యపేటలో రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన జేసీ అపూర్వ భరత్..



కాకినాడ, (జీఎస్ బి వార్త ) : రేషన్ సరుకుల నాణ్యతపై నేరుగా ప్రజలతో మాట్లాడి వివరాలు ఆరా తీసిన జేసీ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ షాపులు ద్వారా పేద ప్రజలకు నాణ్యమైన సరుకులను సకాలంలో అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేటలోని బచ్చు కేదర్ నాథ్ రేషన్ షాపును జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. పౌరసరఫరాల అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ.. నేరుగా రేషన్ దుకాణంలోకి వెళ్లి, బియ్యం నిల్వలు, ఇతర సరుకుల స్టాక్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకుల నాణ్యత ఎలా ఉందనే విషయమై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోపాలకు తావులేకుండా నిబంధనల ప్రకారం పంపిణీ జరగాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రేషన్ సరుకులు తీసుకునేందుకు వచ్చిన స్థానిక వినియోగదారులతో జేసీ అపూర్వ భరత్ మాట్లాడి సరుకులు నాణ్యత, సక్రమంగా అందుతున్నాయా, తూకంలో తేడాలు ఏమైనా ఉంటున్నాయా, డీలర్ ప్రవర్తన ఎలా ఉందనే అంశాలపై వారిని నేరుగా అడిగి వివరాలు సేకరించారు. ప్రజల నుంచి వచ్చిన స్పందనను నమోదు చేసుకుని అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు నాణ్యమైన నిత్యవసరకులు అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అధిక మొత్తంలో సొమ్ము వ్యచ్చించి రేషన్ షాపుల ద్వారా నిత్యవసరకులు పంపిణీ చేస్తున్నన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు విధిగా రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. పేద ప్రజలకు సకాలంలో నాణ్యమైన, సకాలంలో సరుకులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో ఎవవైనా అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రేషన్ పంపిణీలో పారదర్శకత పాటించాలని డీలర్ కు జేసీ స్పష్టం చేశారు. ఈ ఆకస్మిక పరిశీలనలో జేసీ వెంట పౌరసరఫరాల అధికారి ప్రసన్న లక్ష్మీదేవి, కాకినాడ రూరల్ తహసీల్దార్ ఎస్. పోతురాజు, సీఎస్డీటీ వీరాస్వామి, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు, స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో గెజిటెడ్ ఆఫీసర్స్ కేటగిరీలో పతకాలు

## కాకినాడ ఏఆర్ డీఎస్పీ



కాకినాడ, (జీఎస్ బి వార్త ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో గెజిటెడ్ ఆఫీసర్స్ కేటగిరీలో పతకాలు సాధించిన కాకినాడ జిల్లా ఏఆర్ డీఎస్పీ వి.జి. శ్రీహరి రావును అభినందించిన జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, కాకినాడ, (జీఎస్ బి వార్త ) : ఈ నెల 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు గుంటూరు జిల్లా అమరావతిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో డీఎస్పీ మరియు అంతకంటే ఉన్నత స్థాయి అధికారులతో కూడిన గెజిటెడ్ ఆఫీసర్స్ కేటగిరీలో కాకినాడ జిల్లా తరఫున పాల్గొన్న ఏఆర్ డీఎస్పీ శ్రీ వి.జి. శ్రీహరి రావు విశిష్ట ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. లాన్ టెన్నిస్ సింగిల్స్‌లో బంగారు పతకం, లాన్ టెన్నిస్ డబుల్స్‌లో బంగారు పతకం, టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో కాంస్య పతకం సాధించి కాకినాడ జిల్లా పోలీసులకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందుమాధవ్, ఐపీఎస్ గారు శ్రీ వి.జి. శ్రీహరి రావును తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. గెజిటెడ్ ఆఫీసర్స్ విభాగంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# చంద్రశేఖర స్వామి ఆలయంలో నేడు సప్త జాలాభిషేక పూజలు



పెద్దాపురం, సెప్టెంబర్ 5, జి ఎస్ బి వార్త : పెద్దాపురం శ్రీ విశవేశ్వర చంద్రశేఖర స్వామి ఆలయంలో ఈనెల 6వ తేదీ ఆదివారం విశ్వ శాంతి కోరుతూ సప్త జాలాభిషేక పూజలు చేపడుతున్నట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె జగదీశ్వర రావు, ఆలయ చైర్మన్ జట్ల యుగంధర్ లు తెలిపారు. శనివారం వారు తెలుపుతూ విశ్వ శాంతి, పెద్దాపురం పట్టణ శాంతి కోరుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకూ నిర్వవించే ఈ మహోత్సవంలో ఏడు పుణ్య నదులనుంచి తీసుకు వచ్చిన పవిత్ర జలాలతో అన్నపూర్ణ సమేత శ్రీ విశవేశ్వర స్వామికి, శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత చంద్రశేఖర స్వామికి, శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేపడుతున్నట్టు తెలిపారు. ఇంకా దేవతా మూర్తులకు పంచామృత, అన్నాభిషేక, సుగంధభిషేక పూజలు చేపట్టనున్నట్టు వారు తెలిపారు. ఈ పూజల్లో పాల్గొని ప్రత్యేకంగా గోత్ర నామాలతో పూజలు చేయించుకో దలచిన భక్తులు ముందుగా ఆలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చెయ్యాలని ఆలయ అధికారి జగదీశ్వర రావు, ఆలయ చైర్మన్ యుగంధర్ లు తెలిపారు.



# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల మంజూరు

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



కాకినాడ, (జీఎస్ బి వార్త ) : అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల మంజూరు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ మూడో దఫా సమావేశం కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగాప్రతిపాదించిన దరఖాస్తుల పై కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులతో కలిసి క్షుణ్ణంగా..నియమ నిబంధనల మేరకు పరిశీలించి సూచనలు సలహాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు నియమ నిబంధనల మేరకు అక్రిడిటేషన్ లు మంజూరు చేయడంజరుగుతుందన్నారు.ఇది నిరంతర ప్రక్రియ అని.. అర్హులైన జర్నలిస్టులు ఇంకనూ ఉన్ననూ తదుపరి సమావేశం లో చర్చించి నిర్ణయించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి తిప్పేనాయక్, ఐ డపి ఆర్ డి డి మరియు కన్వీనర్ బి.పద్మజ,నగర పాలక సంస్థ కమిషనర్ /గృహ నిర్మాణ సంస్థ పిడి,ఎన్.వి సత్యనారాయణ,జిల్లా ప్రధాన రవాణా అధికారి కే రమేష్,కమిటీ సభ్యులు నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్,శోభన్ బాబు, కామేశ్వర రావు, త్రిమూర్తులు,శ్రీనివా సరావు పల్లంరాజు, సాయినాథ్, దురానీ,శివ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధిపై కలెక్టర్‌తో టీటీడీ అర్చకుల చర్చ



రంపచోడవరం(జీఎస్ బి వార్త) : పోలవరం జిల్లాలో ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాధాన్యం కలిగిన టీటీడీ గోవిందగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్‌తో ఆలయ అర్చకులు శనివారం సాయంత్రం చర్చించారు. కలెక్టర్ కార్యాలయంలోని ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్‌ను టీటీడీ గోవిందగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ అర్చకులు దీవి పార్థు స్వామి, గోవర్ధనం మణికంఠ స్వామి, ఆలయ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి అంచూరి శిరీష మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రస్తుత పరిస్థితి, అభివృద్ధికి అవసరమైన చర్యలు, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాల్సిన సౌకర్యాలు తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడంతో పాటు ఆలయ పరిసరాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు సంబంధించిన అంశాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. ఆలయ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీర్వచనాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను సమర్పించారు.

# పర్యటక ప్రాంతాలను అభివృద్ధి చేసి, పర్యాటకులను మరింతగా ఆకర్షించేలా



రంపచోడవరం, సెప్టెంబర్ 5:(జీఎస్ బి వార్త) పోలవరం జిల్లాలోని పర్యటక ప్రాంతాలను అభివృద్ధి చేసి, పర్యాటకులను మరింతగా ఆకర్షించేలా అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. శనివారం రంపచోడవరంలోని స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో టూరిజం అధికారులతో జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పర్యటక ప్రాంతాల అభివృద్ధి, పర్యాటకులకు అవసరమైన సౌకర్యాల కల్పన తదితర అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలో ప్రకృతి అందాలతో అలరారే పర్యటక ప్రాంతాలను పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. పర్యటక ప్రాంతాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పర్యాటకులు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా అవసరమైన ప్రదేశాల్లో చెత్తకుండీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రమాదకరమైన జలపాతాలు, వాటర్‌ఫాల్స్ ప్రాంతాల్లో పర్యాటకుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రమాద హెచ్చరికలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన హెచ్చరిక బోర్డులను స్పష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పర్యటక ప్రాంతాల్లో పర్యాటకులకు మెరుగైన అనుభూతి కలిగేలా మౌలిక వసతులు, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో టూరిజం రీజినల్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి, జిల్లా టూరిజం అధికారి జి. దాసు, కన్సల్టెంట్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 21.15 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

రాజమహేంద్రవరం (జీఎస్ బి వార్త) : పేదలకు పంపిణీ చేయాల్సిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీని విజిలెన్స్, పౌరసరఫరాలు, రెవెన్యూ అధికారులు శనివారం ఉదయం రాజమహేంద్రవరం సమీపంలో పట్టుకున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పేదలకు అందాల్సిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ స్పష్టం చేశారు. జిల్లాలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై నిఘా కొనసాగుతుందని తెలియ జేయడం జరిగింది. విజిలెన్స్ బృందం తెలిపిన వివరాల ప్రకారం, విజయవాడ నుంచి రాజమహేంద్రవరం వైపు వస్తున్నాఆ29ఎ4146 నంబరు గల లారీని శనివారం ఉదయం 8 గంటల సమయంలో తనిఖీ చేయగా, 423 బస్తాల్లో మొత్తం 21,150 కిలోల (21.15 టన్నుల) పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఒక్కో బస్తాలో 50 కిలోల చొప్పున బియ్యం ఉన్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ.10.15 లక్షలు కాగా, లారీ విలువ సుమారు రూ.12 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని భద్రత నిమిత్తం అదుపులో ఉంచినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంపై 6ఏ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. బియ్యం అక్రమ రవాణాకు పాల్పడినట్లు గుర్తించిన పెంకి రాంబాబు, బాలస్వామి, లారీ డ్రైవర్, క్లీనర్‌పై రాజమహేంద్రవరం ××× టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఖాళీ లారీని పోలీసులకు అప్పగించినట్లు వారు తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సీఐ శేఖర్‌బాబు, సీఎస్‌డీటీ కె. సూర్యప్రభాకర్, ఏఎంవీఐ సుమ, రెవెన్యూ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్ అంజలి తదితరులు పాల్గొన్నట్లు విజిలెన్స్ బృందం తెలిపింది.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.